ప్రజాశక్తి

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 357 | విజయవాడ, గురువారం 27 జులై 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 27 July 2023 | Rs

బీడు భూములకు ఇ-క్రాప్

- శ్రీసత్యసాయి, నెల్లూరులో అక్రమాలు
- సిఎం, మంత్రి సీరియస్

లోపలి పేజీలో..

సంజు VS ఇషాన్

- ఎవరికి చోటు దక్కేనో..
- నేడు వెస్టిండీస్‌తో తొలి వన్డే

8

లోక్ సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలియజేస్తూ తమ స్థానాల్లో నిలబడ్డ ప్రతిపక్షాల సభ్యులు

పోటెత్తిన గోదావరి

భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక • అర్ధరాత్రి తర్వాత మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం!

- రామాలయం రాజవీధుల్లోకి వరద
- కాటన్ బ్యారేజీ వద్ద 10.70 అడుగులు
- భయం గుప్పెట్లో ముంపు మండలాలు, లంక గ్రామాల ప్రజలు

భద్రాచలం పట్టణంలోకి చేరుకున్న వరద నీరు

ప్రజాశక్తి- యంత్రాంగం

వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తోడు ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేయడంతో గోదావరి నది పోటెత్తింది. భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో, పోలవరం ముంపు మండలాల వాసులు, లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం నెమ్మదించిన వరద ప్రవాహం బుధవారం ఉదయం నుంచి క్రమంగా మళ్లీ పెరిగింది. గంటగంటకూ నీటిమట్టం పెరుగుతూ వచ్చింది. భద్రాచలం వద్ద మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో 43 అడుగులకు, రాత్రి 10 గంటలకు 48.30 అడుగులకు నీటిమట్టం చేరుకోవడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఇదే విధంగా కొనసాగితే బుధవారం అర్ధరాత్రికి మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. స్లూయిజ్‌ల నుంచి వచ్చిన వరద రామాలయం పరిసరాలను ముంచెత్తింది. ఆలయ రాజవీధులతో పాటు ఆవరణలోని విస్టా కాంప్లెక్స్‌లోకి వరద నీరు చేరింది. భద్రాచలం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. భద్రాచలం-కూనవరం రహదారిపైనుంచి వరద ఉధృతంగా పారుతోంది. భద్రాచలం ఏజెన్సీలో పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. భద్రాచలం వద్ద 10,83,434 క్యూసెక్కుల వరద ఇన్‌ఫ్లో ఉండగా, అంతే మొత్తంలో దిగువకు వదులుతున్నారు. దుమ్ముగూడెం, తాలిపేరు ప్రాజెక్టుల నుంచి వరద కొనసాగుతోంది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 10.70 అడుగుల నీటిమట్టం నమోదైంది. దీంతో, ఈ బ్యారేజీ 175 గేట్ల ద్వారా 8,33,499 క్యూసెక్కుల నీటిని దిగువకు (సముద్రంలోకి), 6,900 క్యూసెక్కుల నీటిని పంట కాలువలకు విడుదల చేస్తున్నారు. వరద నీటి ప్రవాహం పెరగడంతో లంక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో అన్ని రేవులు, స్నానఘట్టాలను అధికారులు మూసేశారు. మంగళవారం గోదావరి కాస్త తగ్గడంతో అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిలాల్లోని ముంపు మండలాల నిర్వాసితులు కొందరు పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు చేరుకున్నారు. గోదావరి మరోసారి పెరుగుతుండడంతో మళ్లీ పునరావాస కేంద్రాలకు, ఎత్తైన ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోన్న శబరి వాగులో చిక్కుకున్న తెలంగాణ ఆర్‌టిసి బస్సు

చింతూరు వద్ద శబరి నది ప్రమాద స్థాయిలో ప్రవహిస్తోంది. క్రమంగా పెరుగుతూ బుధవారం సాయంత్రానికి 32 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. దీంతో, ఈ మండలంలోని సోకిలేరు, చంద్రవంక, కొయగురు, చీకటి వాగు తదితర వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. కొయగురు వాగు రోడ్డుపై ప్రవహించడంతో ఆంధ్ర-ఒడిశా రహదారులు స్తంభించాయి. సోకిలేరు వాగు ప్రవాహం వల్ల విఆర్.పురం-చింతూరు మండలాలకు సంబంధాలు తెగిపోయాయి. కొయగురు వాగు దాటుతున్న తెలంగాణ ఆర్‌టిసి బస్సు వరద నీటిలో చిక్కుకుంది. స్థానికుల సహాయంతో దీనిని బయటకు తరలించారు. వరద ఉధృతి పెరగడంతో ఎటపాక మండలం మురుమూరుకు, భద్రాచలం-కూనవరం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఇంకా ప్రమాద స్థాయిలో వచ్చే అవకాశం ఉందని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో ముంపు ప్రాంత ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారు.

'పోలవరం'లో 22.467 మీటర్ల నీటిమట్టం

సీలేరు, ఇంద్రావతి, శబరి ఉపనదులతోపాటు పోలవరం ప్రాజెక్టు ఎగువన కొండవాగులు గోదావరిలో కలుస్తుండడంతో వరద క్రమక్రమంగా పెరుగుతోంది. దీంతో, పోలవరం ప్రాజెక్టు నుండి 8,50,589 క్యూసెక్కుల వరద జలాలను దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి పి.వెంకటరమణ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 31.940 మీటర్ల నీటిమట్టం, దిగువన 23.570 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ వద్ద 32.660 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ వద్ద 23.000 మీటర్ల నీటిమట్టం నమోదైంది. పోలవరంలో 22.467 మీటర్ల

మిగతా 2లో

మరో రెండు రోజులు భారీ వర్షాలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మరో రెండు రోజులు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనానికి రుతుపవన ద్రోణి బుధవారం తోడైంది. దీని ప్రభావంతో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయి. మత్స్యకారు లెవ్వరూ చేపలవేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. 27న పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో అధికారులను రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరో రెండు రోజులు వర్ష తీవ్రత ఎక్కువగా ఉన్నందున పాత భవంతులను వీడి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని హెచ్చరించింది.

మోడీపై అవిశ్వాస తీర్మానం

సమ్మతి తెలిపిన స్పీకర్ • చర్చ ఎప్పుడు చేపట్టేది త్వరలో వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మణిపూర్ అంశంపై లోక్‌సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం దాల్చడాన్ని నిరసిస్తూ, ఆయనను ఎలాగైనా పార్లమెంట్‌కు రప్పించి, మాట్లాడించాలనే ప్రయత్నంలో భాగంగా కేంద్ర మంత్రి మండలిపై అవిశ్వాసం ప్రకటిస్తూ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఇచ్చిన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వా తీర్మానం ప్రవేశపెడితే.. ప్రధాని మోడీ మాట్లాడటంతో పాటు తమకూ పలు అంశాలను లేవనెత్తడానికి అవకాశం లభిస్తుందనే యోచనతో ప్రతిపక్ష కూటమి ఈ అడుగువేసింది.

తొలుత కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్, బిఆర్‌ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు అవిశ్వాస తీర్మానం నోటీసులను లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్‌కు అందజేశారు. లోక్‌సభలో రూల్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ కండక్ట్ ఆఫ్ బిజినెస్‌లోని 17వ అధ్యాయంలోని రూల్ 198 (బి) కింద, అవిశ్వాస తీర్మానాన్ని సభలో అనుమతించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. సవరించిన బిజినెస్ జాబితాలో తీర్మానాన్ని చేర్చాలని కోరారు. నామా నాగేశ్వరరావు అవిశ్వాస తీర్మానం నోటీసులపై ఎంపిలు బిబి పాటిల్, రంజిత్ రెడ్డిలతో పాటు, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసి కూడా సంతకాలు చేశారు. కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ "ఇండియా

మిగతా 7లో

బిజెపితోనే వైసిపి, టిడిపి

- అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తామన్న విజయసాయి
- మద్దతుగా నిలబడని గల్లా జయదేవ్

లోపలి పేజీలో..

కేంద్ర వ్యూహాత్మక స్కెచ్‌లో గంగవరం

పాత బకాయి రూ.50 కోట్లు చూపుతూ రూ.1000 కోట్ల సరుకు దిగ్బంధనం

- స్టీల్‌ప్లాంట్ ఉసురు తీసేందుకు బిజెపి సరికొత్త కుట్ర

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించే ప్రయత్నాల్లో భాగంగా కేంద్రంలోని బిజెపి సర్కారు కుట్రలకు పాల్పడుతోంది. అవసరమైన నిధులు ఇవ్వకుండా, ముడిసరుకును రానివ్వకుండా అవాంతరాలు కలిగించడమే పనిగా పెట్టుకుంది. అదానీ గంగవరం పోర్టుకు పాత బకాయి రూ.50 కోట్లు స్టీల్‌ప్లాంట్ చెల్లించాలన్న ఒకే ఒక కారణంతో వారం రోజులుగా రూ.1000 కోట్ల విలువైన (రష్యా, అమెరికా నుంచి వచ్చిన) 2.65 లక్షల టన్నుల కోకింగ్ కోల్‌ను స్టీల్‌ప్లాంట్‌కు ఈ పోర్టు నుంచి విడుదల చేయనీయకుండా కేంద్రంలోని మోడీ సర్కారు ఆటంకాలు సృష్టిస్తోంది. ప్లాంట్‌కు పంపించడానికి కన్వేయర్ బెల్టులు సరిగ్గా లేవనే సాకును తాజాగా చూపింది. కేంద్ర ప్రభుత్వ కుట్రల్లో అదానీ గంగవరం పోర్టు భాగస్వామ్యమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 25న పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ కొంచెం పూర్తయిందని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కూడా చేయాల్సి ఉందని ప్రకటించారు. దీంతో, ఈ ప్లాంట్ పీకనులిమి చంపెయ్యాలన్న ఘోరమైన ప్రణాళిక వెల్లడవుతోంది.

స్టీల్‌ప్లాంట్‌లో కోకింగ్ కోల్ ఎంత ఉంది?

బుధవారం నాటికి వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వద్ద కేవలం 25 వేల టన్నులే కోకింగ్ కోల్ ఉంది. రోజుకు 11 వేల టన్నులు అవసరం. అంటే, రెండు రోజులకే ఇది సరిపోతుంది. ముడిసరుకు అందుబాటులో లేకపోతే మూడో రోజు నుంచి ఉత్పత్తిని నిలిపివేయాల్సి వస్తుంది. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా, స్టీల్‌ప్లాంట్ గోడ పక్కనే ఉన్న గంగవరం పోర్టు నుంచి రావాల్సిన కోకింగ్ కోల్‌ను రానీయకుండా కేంద్ర ప్రభుత్వం మోకాలడ్డుతోంది. గడిచిన మూడు రోజులుగా ఒకసారి 1,300 టన్నులు, మరోసారి 2,500 టన్నులు మాత్రమే ప్లాంట్‌కు పంపింది. ప్లాంట్‌కు గంగవరం నుంచి రోజుకు రెండు కన్వేయర్ బెల్టుల ద్వారా 16 వేల టన్నులు రావాలి. స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రయివేటీకరణ స్కెచ్‌లో గంగవరం పోర్టు యాజమాన్యం భాగస్వామ్యమై రా మెటీరియల్‌ను అందనీయకుండా చేస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి జులై 26 వరకూ రూ.56.85 కోట్లు అంటే, నెలకు దాదాపు రూ.15 కోట్లు గంగవరం పోర్టుకు స్టీల్‌ప్లాంట్ చెల్లిస్తూ వచ్చింది. గతంలో ఎన్నడూ పోర్టుకు బకాయి ఉన్న పరిస్థితి లేదు. అయితే, కేంద్ర విధానం వల్ల రూ.50 కోట్లు బకాయిపడింది. కేంద్రం కుట్రలతో స్టీల్‌ప్లాంట్ రూ.180 కోట్ల జిఎస్‌టి కట్టలేక డిఫాల్టర్ అయింది. ప్లాంట్ ఇటువంటి పరిస్థితులను ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ఉద్యోగులు, కార్మికుల జీత భత్యాలకు సైతం స్టీల్‌ప్లాంట్ ఆర్థిక పరిస్థితి ఈ నెలలో అనువుగా లేదన్న ఆందోళన ప్లాంట్ ఉన్నతాధికారులను తాజాగా కలవరపరుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి : ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కన్వీనర్ జె.అయోధ్యరాం

స్టీల్‌ప్లాంట్ వద్ద 1100 ఎకరాలు తీసుకున్న గంగవరం పోర్టు కేవలం రూ.50 కోట్ల పాత బకాయి కోసం రూ.1000 కోట్ల విలువైన లక్షల టన్నుల కోకింగ్ కోల్ ఇవ్వనడంపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, ఉత్తరాంధ్ర ప్రాంత ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలని ఉక్కు

మిగతా 2లో

కడప స్టీలుపై కేంద్ర వైఖరికి నిరసనగా 31న ధర్నాలు

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కడప జిల్లాలో స్టీలుప్లాంటు సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రకటించడం రాష్ట్ర ప్రజలను మోసగించడమేనని, దీనికి నిరసనగా ఈ నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నాలు జరపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ధర్నాల్లో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, రాష్ట్ర ప్రగతి కోరుకునేవారు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కడపలో రాష్ట్రమే సొంతంగా కర్మాగారం నిర్మిస్తుందంటూ ఆర్భాటంగా శంకుస్థాపన చేసినా ఇప్పటి వరకూ దానికి అతీగతి లేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా పార్లమెంటులో ప్రకటన చేస్తుంటే రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు మాట్లాడకుండా కూర్చోవడం బిజెపికి సాగిలపడటం తప్ప మరొకటి కాదని శ్రీనివాసరావు విమర్శించారు.

ప్రైవేటీకరణపై అధికారులకు పాఠాలు

- కేంద్రం నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఇప్పటికే ప్రయివేటీకరణపై అతి వేగంగా అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ విధానాలపై అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన కసరత్తును ప్రారంభించింది. ప్రబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యంతో పథకాల అమలుపై ప్రధానంగా ఈ శిక్షణ జరగనుందని సమాచారం. ప్రధానంగా ఎంపిక చేసిన నగరాలకు చెందిన అధికారులకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.కేంద్ర ఎకనామిక్ అఫైర్స్ (డిఇఎ) ఆధ్వర్యంలో ఈ శిక్షణ జరగనుంది. డిఇఎ అధ్వర్యంలోనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ సెక్రటేరియట్ ఏర్పాటుచేశారు. ఈ విభాగం నేతృత్వంలోనే గుర్తించిన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూనే వాటిని నేరుగా ప్రభుత్వం తరపున కాకుండా ప్రయివేటు భాగస్వామ్యంతో నిర్వహించాలని సూచించనున్నారు. రాష్ట్రాల్లోని గ్రూప్-ఎ స్థాయి అధికారులకు ప్రత్యేకంగా ఈ శిక్షణ అందించనున్నారు. ఇందులో భాగంగానే ప్రాజెక్టులకు సంబంధించి నాయకత్వ బాధ్యతలు, కాంట్రాక్ట్ మంతనాలు, నిర్వహణలో న్యాయ చిక్కులు రాకుండా చూడటం తదితర అంశాలను అజెండాలో చేర్చారు. ఇవన్నీ అధికారుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకేనని చెబుతూనే పిపిపి విధానంపై ఫోకస్ పెట్టడం విశేషం.

31 నుంచి భేటీలు

ఈ శిక్షణ సమావేశాలను ఈ నెల 31 నుంచి బెంగళూరులో ప్రారంభించి తరువాత కోల్‌కతా, ఇండోర్, రాయ్‌పూర్‌లలో నిర్వహించనున్నారు. ఆయా రంగాల్లో పాల్గొనే ప్రతినిధుల వివరాలను త్వరగా పంపించాలని కేంద్ర అధికారులు కోరారు. ఈ సమావేశాల్లో కేంద్రంలోని 24 శాఖల అధికారులు పాల్గొని అవగాహన కల్పించనున్నారు. రాష్ట్రాల నుంచి కూడా ప్రత్యేకంగా పిపిపి సెల్ అధికారులను కూడా ఆహ్వానిస్తున్నారు. వీరితో పాటు విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కాకినాడ, కర్నూలు, తిరుపతి, చిత్తూరు నగరపాలక సంస్థలను ఈ మౌలికాభివృద్ధికి గుర్తించడం విశేషం. ఆయా ప్రాంతాల అభివృద్ధికోసం అధికారులను పంపించాలని కూడా సూచించింది.

సదస్సులో ప్రసంగిస్తున్న నేషనల్ కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ ఎలక్ట్రిసిటి ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సంద చౌదరి

10 తర్వాత సమ్మెలోకి

17న విద్యుత్ సౌధ ముట్టడి

ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 10 తరువాత సమ్మెలోకి వెళ్లేందుకు సిద్ధం కావాలని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ పిలుపునిచ్చింది. ఆగస్టు 17న విజయవాడలోని విద్యుత్ సౌధ ముట్టడికి భారీగా తరలిరావాలని విద్యుత్ ఉద్యోగులను కోరింది. రాష్ట్రంలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కమ్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసింది. విజయవాడలోని ఎంబివికెలో విద్యుత్‌రంగ ఉద్యోగుల సమస్యలపై ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన భారీ సదస్సు ఈ మేరకు పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వర్షాలు వున్నా, విద్యుత్ అధికారులు బెదిరింపులకు పాల్పడ్డా ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఈ సదస్సుకు ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు భారీగా తరలి వచ్చారు. ఎంబివికె పరిసర ప్రాంతం అంతా విద్యుత్ ఉద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఎంబివికె వద్ద ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరింపజేసినా ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఉద్యోగులు సదస్సుకు హాజరయ్యారు. ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ నాయకులు సూరిబాబు, రాజశేఖర్, రామలింగారెడ్డి, గంగయ్య అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు నేషనల్ కో ఆర్డినేషన్ కమిటి ఆఫ్ ఎలక్ట్రిసిటి ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సంద చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్‌ను మార్కెట్ సరుకుగా మార్చే ప్రయత్నాల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా వుండాలని ఆయన కోరారు. విద్యుత్ సంస్కరణలకు తీవ్ర ప్రతిఘటన రావడంతో దొడ్డిదారిన సంస్కరణలను అమలు చేసేందుకు స్మార్ట్ మీటర్లను ప్రవేశపెడుతోందని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను ప్రవేశపెడితే విద్యుత్ రంగంలో మీటర్ రీడింగ్, బిల్లింగ్ చేసే ఉద్యోగులు వుండరని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ద్వారా అదాని, అంబానీలకు రూ 2.06 లక్షల కాంట్రాక్టును కేంద్రం ఇస్తోందని విమర్శించారు. అలాగే రూ.700, రూ.800కు లభించే విద్యుత్‌మీటర్ల స్థానే ఏడెనిమిది వేలు ఖర్చు చేసి స్మార్ట్ మీటర్లు ఎందుకు పెట్టుకోవాలో ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. విద్యుత్‌కు డిమాండ్ వున్న సమయంలో ఎక్కువ చార్జీలను వసూలు చేసేందుకే ఈ స్మార్ట్ మీటర్లను కేంద్రం ప్రవేశపెడుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఇటీవల యూనిట్ విద్యుత్‌కు రూ.17.80 చెల్లించారని, ఆ రేట్‌ను రూ.50లకు తీసుకెళ్లేందుకు వెనుకాడరని అన్నారు. విద్యుత్ సంస్కరణలను దొడ్డిదారిన

మిగతా 2లో

1న మున్సిపల్ కార్యాలయాల ముట్టడి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆగస్టు 1న చేపట్టనున్న మున్సిపల్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఫెడరేషన్ ఆధ్వర్యాన ఈ నెల 27న చేపట్టాల్సిన మున్సిపల్ కార్యాలయాల ముట్టడిని వర్షాల వల్ల ఆగస్టు ఒకటికి వాయిదా వేసినట్లు తెలిపారు. సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్సులు, సంక్షేమ పథకాలు, క్లాప్ డ్రైవర్లకు వేతనంగా రూ.18,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైద్యురాలు దారుణ హత్య

- ఒంటిపై నగలు అపహరణ

డాక్టర్ మాచర్ల రాధ (ఫైల్)

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్

కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం (బందరు)లో ఓ ప్రముఖ వైద్యురాలు హత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మృతురాలి భర్త కథనం ప్రకారం... జవ్వారుపేటలో డాక్టర్ ఎం.ఎల్.మహేశ్వరరావు, ఆయన భార్య మాచర్ల రాధ కలిసి తల్లీపిల్లల ఆస్పత్రిని నడుపుతున్నారు. కింద ఫ్లోర్‌లో ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. పైఫ్లోరులో డాక్టర్ కుటుంబం నివాసం ఉంటోంది. పిల్లల వైద్యురాలుగా రాధ సేవలందిస్తున్నారు. యథావిధిగా మంగళవారం సాయంత్రం గ్రౌండ్ ఫ్లోర్‌లోని క్లినిక్‌కు వెళ్లిన భర్త మహేశ్వరరావు రాత్రి 11 గంటల సమయంలో ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఇంట్లోని డాక్టర్ రాధా స్పందించలేదు. దీంతో, అనుమానం వచ్చి పైఫ్లోర్‌లోకి వెళ్లి చూడగా భార్య డాక్టర్ రాధ రక్తపు మడుగులో పడి ఉన్నారు. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చారు. జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పి రవి, బందరు డిఎస్‌పి మాధవరెడ్డి, ఇనగుదురుపేట సిఐ ఉమామహేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ టీం రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించాయి. డాక్టర్ రాధను హత్య చేసిన దుండగులు ఆమె కంట్లో కారం కొట్టారు. ఒంటిపై ఉన్న నగలను దోచుకెళ్లారు. డాగ్ స్క్వాడ్‌కు ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు ఇంట్లో కారం చల్లారు. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బందరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని సిసి కెమెరాలు పనిచేయకపోవడంపై ఆరా తీస్తున్నారు. భార్యాభర్తల సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

సీమ ద్రోహి జగన్

- సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యత తెలియని సిఎం
- ఒక్క జివోతో 102 ప్రాజెక్టుల పనులు రద్దు : చంద్రబాబు నాయుడు

లోపలి పేజీలో..

మదనపల్లె మార్కెట్‌లో కిలో టమాటా రూ.168

ప్రజాశక్తి-మదనపల్లె రూరల్

అన్నమయ్య జిల్లా మదనపల్లె మార్కెట్‌లో టమాటా ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. రికార్డు స్థాయిలో బుధవారం కిలో నాణ్యమైన టమాటా రూ.168 పలికింది. ఏ గ్రేడ్ కిలో రూ.140 నుంచి రూ.168, బి గ్రేడ్ రూ.118 నుంచి రూ.138 పలికింది. సగటున కిలో రూ.132 నుంచి రూ.156 వరకు ధర పలికిందని మార్కెట్ యార్డు కార్యదర్శి అభిలాష్ తెలిపారు. మార్కెటుకు కేవలం 361 టన్నులు మాత్రమే వచ్చింది. మంగళవారం రూ.140 పలికిన ధర.. ప్రస్తుతం రూ.160కి పైగా పలకడంతో వినియోగదారుల్లో గుబులు మొదలైంది.

చంద్రబాబుపై సిఐడి కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అసైన్డ్ భూముల కొనుగోలు, బదలాయింపుల విషయంలో సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి పొంగూరు నారాయణ వేర్వేరుగా దాఖలు చేసిన కేసుల విచారణ ఆగస్టు రెండుకు వాయిదా పడింది. విచారణ వాయిదా వేయాలని వాళ్ల తరపున న్యాయవాది కోరగా, అందుకు జస్టిస్ వి రాధాకృష్ణ కృపాసాగర్ అనుమతిస్తూ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మంగళగిరి ఎమ్మెల్యే ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబు, నారాయణపై సిఐడి 2021లో కేసు నమోదు చేసింది. వీటిని కొట్టేయాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలు విచారణకు వచ్చాయి. సీనియర్ అడ్వకేట్ దమ్మాలపాటి శ్రీనివాస్ లేరని, విచారణను వాయిదా వేయాలని చంద్రబాబు తరపున న్యాయవాది కోరారు. దీనిపై అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం చెప్పారు.

తుది దశకు శిరోముండనం కేసు

- ఎస్‌సి కులధ్రువీకరణ పత్రాలపై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

ప్రజాశక్తి-రామచంద్రపురం (కోనసీమ జిల్లా)

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన శిరోముండనం కేసు తుది దశకు చేరింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురంలో దళితులకు శిరోముండనం చేసిన కేసు విశాఖలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక కోర్టులో 1996 డిసెంబర్ 29 నుంచి సుమారు 27 ఏళ్లుగా కొనసాగుతోంది. ఈ కేసులో తుది తీర్పు వచ్చే సమయంలో బాధితులు ఎస్‌సిలు కాదని, క్రైస్తవులని హైకోర్టులో నిందితులు పిటిషన్ వేయడంతో మరింత జాప్యం జరిగింది. తాజాగా ఈ కేసులో కుల ధ్రువీకరణ పత్రాల మంజూరుపై నిందితుల తరుపున చిదంబరం, బాధితుల తరుపున ఎ.సత్యప్రసాద్ బుధవారం వాదనలను వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు తీర్పును రిజర్వు చేశారు. కులధ్రువీకరణ పత్రాల సమస్య పరిష్కారమైతే విశాఖపట్నంలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానంలో త్వరగా తీర్పు వచ్చే అవకాశం ఉందని దళిత నాయకులు గుబ్బల శ్రీనివాసరావు, ఎం.రామకష్ణ తెలిపారు. ఈ కేసులో అప్పటి టిడిపి ఎమ్మెల్యే, ప్రస్తుత వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే బాధితుల్లో ఒకరైన పువ్వల వెంకటరమణ వారం రోజుల క్రితం మృతి చెందారు. మిగిలిన నలుగురు బాధితులు న్యాయం కోసం ఎదురుచూస్తున్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

- ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మైనారిటీ వేదిక డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మణిపూర్‌లో ఆదివాసీలపై దాడులను ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మైనారిటీ వేదిక తీవ్రంగా ఖండించింది. రాష్ట్రంలో వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని కమిటీ సభ్యులు ఫాదర్ మువ్వల ప్రసాద్, సిరిపురపు పిలిప్స్ గ్రిటన్, సిహెచ్ డేవిడ్ బ్రెనహం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనలో మైనారిటీలు అభద్రతా భావానికి గురయ్యే పరిస్థితికి వచ్చిందని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛపై రగడ చేస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ కుట్రదారులను శిక్షించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను మెరుగుపరిచి స్థానిక ప్రజలకు రక్షణగా ఉండాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదేనని తెలిపారు.

కేంద్ర వ్యూహాత్మక 'స్కెచ్'లో 'గంగవరం'

మొదటి పేజీ తరువాయి

పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం కోరారు. ఈ మేరకు బుధవారం రాత్రి మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. గంగవరం పోర్టు చర్యలను తప్పుపట్టారు. భూములిచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.45 శాతం ఉండేదని. వైసిపి ప్రభుత్వం ఈ వాటాను గంగవరం పోర్టుకు అమ్మేయడంతో ఈ దుస్థితి ప్లాంట్‌కు వచ్చిందని పేర్కొన్నారు. ప్లాంట్‌తో పోర్టు వ్యాపారం 80 శాతం ఆధారపడి ఉన్నందున రాజకీయ కుట్రలకు పోర్టు యాజమాన్యం తలొగ్గకుండా నిజాయితీగా వ్యవహరించాలని, రా మెటీరియల్‌ను విడవాలని ఆయన డిమాండ్ చేశారు.

బీడు భూములకు ఇ-క్రాప్

- శ్రీసత్యసాయి, నెల్లూరులో అక్రమాలు
- సిఎం, మంత్రి సీరియస్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతుల కోసం అమలు చేస్తున్న అన్ని పథకాలకూ ఇ-క్రాప్‌ను ప్రభుత్వం ప్రామాణికం చేయగా, సదరు ఇ-క్రాప్ నమోదుల్లో అక్రమాలు ఒక్కొక్కటి బయటికొస్తున్నాయి. నిరుడు ఖరీఫ్‌లో రైతులు సాగు చేయకుండా బీడు పెట్టిన భూముల్లో పంటలు సాగైనట్లు ఇ-క్రాప్ రికార్డులు సృష్టించిన ఉదంతాలు శ్రీసత్యసాయి, నెల్లూరు జిల్లాల్లో వెలుగు చూశాయి. ఒక వైపు భూములు ఖాళీగా కనిపిస్తుండగా ఇంకో వైపు ఇ-క్రాప్‌లో పంటలు సాగైనట్లు నమోదు చేశారు. ఇ-క్రాప్‌లో సాగుల నమోదుకు ఒక్కొక్క రైతు నుంచి కనీసం రూ.500-1,000 వసూలు చేశారు. ఒక్కొక్క రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె)కు కనీసం రూ.రెండు లక్షలు వసూలు చేసేలా టార్గెట్‌లిచ్చి మరీ అవినీతికి పాల్పడ్డారు. బీడు భూములే కాకుండా రైతులు సాగు చేసిన పంటకు బదులు వేరే పంటలను నమోదు చేశారు. ఈ అక్రమాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నట్లు తెలిసింది. సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్‌ను ఆదేశించనట్లు సమాచారం. వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సైతం ఈ విషయంపై కమిషనర్‌తో చర్చించినట్లు తెలుస్తోంది. మరికొన్ని జిల్లాల నుంచీ ఇ-క్రాప్ అక్రమాలపై ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర వ్యాస్తంగా కూలంకషంగా పరిశీలించాలని మంత్రి సూచించినట్లు సమాచారం.

వాటాలేసుకున్నారు!

శ్రీసత్యసాయి జిల్లాలో ఒక వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడి) 2022-23 ఖరీఫ్‌లో ఇ-క్రాప్ నమోదుల సమయంలో కింది స్థాయిలోని ఎ.ఒ.లకు, ఆర్‌బికె అసిస్టెంట్లకు టార్గెట్‌లు ఫిక్స్ చేశారు. బీడు భూముల్లో పంటలు వేసినట్లు ఇ-క్రాప్‌లో నమోదు చేయాలంటే ఒక్కో రైతు నుంచి రూ.500 వసూలు చేయాలని నిర్ణయించారు. ఒక్కో ఆర్‌బికె పరిధిలో వెయ్యి మంది వరకు రైతులుంటారు. వారిలో 400 మంది పంటలు వేయలేదు. వారి నుంచి రూ.500 చొప్పున తీసుకొని పంట వేసినట్లు ఇ-క్రాప్‌లో ఎక్కించేందుకు ప్లాన్ చేశారు. మరో ప్యాకేజీనీ ముందుకు తెచ్చారు. ఆర్‌బికె నుంచి ఎంతైనా వసూలు చేసుకోండి తమకు మాత్రం రూ.60 వేలు ఇవ్వండని మాట్లాడుకున్నారు. ఆ డబ్బును ఎ.డి., ఎ.ఒ, ఇంకా పైకి వాటాలు వేశారు. మీడియాకూ వాటా ఇవ్వాలన్నారు. ఈ రకంగా వసూలు చేసిన అమౌంట్‌లో వాటాలు కుదరక ఒక మీటింగ్‌లో తేడాలొచ్చి విషయం బహిర్గతమైంది. సిఎం, మంత్రి వరకు వెళ్లింది. ఇటువంటి ఆరోపణలే వ్యవసాయ మంత్రి జిల్లా నెల్లూరులోనూ వెలుగు చూశాయి.

విసిలో వార్నింగ్

మంగళవారం కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (విసి)లో ఇ-క్రాప్ అక్రమాల అంశం చర్చకొచ్చింది. ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, అక్రమార్కులను ఎవ్వరూ కాపడలేరు, జాగ్రత్తగా ఉండాలని కమిషనర్ హెచ్చరించారు. తాను విసికి ఆలస్యంగా రావడానికి కారణం ఇదేనని, మంత్రి పిలిపించి మాట్లాడారని అధికారులకు చెప్పినట్లు సమాచారం. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఇ-క్రాప్ అక్రమాలపై ఆరోపణలొస్తున్నాయి. అక్రమాల వెనుక అక్కడక్కడ అధికారపార్టీ నేతల ఒత్తిళ్లు, అండ ఉంటున్నాయని వ్యవసాయశాఖ అధికారులు వాపోతున్నారు.

సీమ ద్రోహి జగన్

- సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యత తెలియని సిఎం
- ఒక్క జివోతో 102 ప్రాజెక్టుల పనులు రద్దు : చంద్రబాబు

సాగునీటి ప్రాజెక్టుల గురించి వివరిస్తున్న చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం రాయలసీమకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేశారని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దీనికి నాలుగేళ్లలో సీమ ప్రాజెక్టుల పనులు జరిగిన తీరే నిదర్శనమని చెప్పారు. వైసిపి ప్రభుత్వం మొత్తం 198 ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్లు మొత్తాన్ని ప్రీక్లోజర్ చేసిందని, అందులో రాయలసీమలో 102 ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. వీటిలో ప్రధానంగా కర్నూలులో 9, చిత్తూరులో 29, కడపలో 14, అనంతపురంలో 38, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు 16 ఉన్నాయని వివరించారు. ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులను పూర్తిచేయరని, తనకు కమీషన్లు ఇచ్చే కాంట్రాక్టర్లకు మాత్రం అవసరం లేకపోయినా సిఎం పనులు అప్పగిస్తారని విమర్శించారు. గుండ్లకమ్మ ఏమైంది? పులిచింతల గేట్లు ఎందుకు కొట్టుకుపోయాయి? సుంకేశుల ప్రాజెక్టు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. 2020 నాటికి పూర్తిచేస్తామన్న తెలుగుగంగ, హంద్రీనీవా, సోమశిల, ఎబిఆర్ ఫేజ్-2 ప్రాజెక్టులకు అతీగతీ లేదన్నారు. మడకశిర బ్రాంచ్‌కెనాల్ ప్రాజెక్టు నిర్వహణ గాలికి వదిలేశారన్నారు. టిడిపి హయాంలో వేదవతి ప్రాజెక్టుకు రూ.1,942 కోట్ల పనులకు టెండర్లు పిలిచామన్నారు. జరిగిన పనులకు ఒక్కపైసా కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. గాలేరు నగరి ఫేజ్-1, 2 పనులు వామికుంట, సర్వరాయసాగర్ వరకు వెళ్లి ఆగిందని, వైసిపి ప్రభుత్వం రూపాయి ఖర్చుపెట్టలేదని పేర్కొన్నారు. 93శాతం పనులు పూర్తయిన ఎస్‌ఆర్‌బిసి రిజర్వాయర్‌ను పూర్తి చేయడానికి నాలుగేళ్ల సరిపోలేదని విమర్శించారు. టిడిపి ముచ్చుమర్రికి రూ.549కోట్లు ఖర్చుపెడితే వైసిపి కేవలం రూ.5కోట్లతో సరిపెట్టి ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా పక్కనపెట్టిందని చెప్పారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలకు తమ ప్రభుత్వ హయంలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.8291కోట్లు ఖర్చు చేస్తే, వైసిపి ప్రభుత్వం రూ.2011 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. తాను అధికారంలోకి వచ్చాక పట్టిసీమ నిర్మించి, కృష్ణా జలాలను సీమకు అందించానని తెలిపారు. నదుల అనుసంధానం ప్రాజెక్టులో ఇది తొలి అడుగు అని చెప్పారు. గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, పెన్నా నదులతో కలిపి మొత్తం రాష్ట్రంలో చిన్నవి పెద్దవి 69 నదులు ఉన్నాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఆ నీటిని నేరుగా వివిధ మార్గాల్లో ఇచ్చాపురం వరకు అందించేలా ప్రణాళికలు వేశామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే నదుల అనుసంధానంలో భాగంగా రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తామన్నారు. జగన్ ప్రీక్లోజర్ చేసిన 102 ప్రాజెక్టుల్ని మరలా తెరిపించి పూర్తిచేస్తామని చెప్పారు.

జగన్ పాలనలో గుంతల రాజ్యం

- బహిరంగ సభలో నారా లోకేష్

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

మాట్లాడుతున్న నారా లోకేష్

బాహుబలి సినిమాలో కుంతల రాజ్యం చూశామని, జగన్మోహన్‌రెడ్డి పాలనలో గుంతల రాజ్యం చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవా చేశారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర ప్రకాశం జిల్లా ఒంగోలులో బుధవారం ప్రారంభమైంది. ఒంగోలులోని మంగమూరు రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఒక్క గుంత కూడా పూడ్చలేకపోయారని విమర్శించారు. రోడ్ల మీద గుంతల్లో వరి నాట్లు నాటి కొందరు, చేపలు పడుతూ కొందరూ నిరసన తెలుపుతున్నారని అన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ టిడిపి అయితే, దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ఉందని విమర్శించారు. టిడిపి హయాంలో అన్న క్యాంటీన్లు, చంద్రన్న బీమా, పండుగ కానుకలు ఇచ్చారని, రైతులకు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. సెంటు స్థలాల పేరుతో రూ.7 వేల కోట్ల ప్రజాధనాన్ని జగన్ లూటీ చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు అందరికీ ఉచితంగా ఇళ్లు కట్టిస్తానని చెప్పారని, ఇప్పుడు ఇళ్లు కట్టకపోతే పట్టా లాక్కుంటున్నారని అన్నారు. దేశంలో వంద సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిన మొదటి సిఎం జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు రూ.2500 కోట్లు కొట్టేశారని, ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మోసం చేశారని అన్నారు. దోపిడీదారులకు వైసిపి కొమ్ము కాస్తోందని విమర్శించారు. పాదయాత్రలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పాల్గొన్నారు.

కుండపోత

విశాఖ కాన్వెంట్ జంక్షన్‌లో రైల్వే వంతెన కింద నిలిచిపోయిన వాహనాన్ని నెట్టుతున్న దృశ్యం

- రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు
- విజయవాడ దుర్గమ్మ ఘాట్‌రోడ్డు మూసివేత
- ఆంధ్ర- తెలంగాణకు నిలిచిన రాకపోకలు
- పిడుగుపాటుకు ఒకరు మృతి

ప్రజాశక్తి - యంత్రాంగం

వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా జోరుగా వర్షాలు కురిశాయి. ఎడతెరిపిలేకుండా వాన పడుతూనే ఉండటంతో జనజీవనం స్తంభించింది. ఏజెన్సీ ప్రాంతాల్లోని వాగులు, గెడ్డలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కొండచరియలు విరిగిపడుతుండటంతో విజయవాడ కనకదుర్గమ్మ ఘాట్ రోడ్డును మూసివేశారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని కట్టలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆంధ్ర-తెలంగాణకు రాకపోకలు నిలిచిపోయాయి. మరో మూరు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

విశాఖలోని పూర్ణామార్కెట్, కాన్వెంట్ జంక్షన్, రైల్వే న్యూకాలనీ, జ్ఞానాపురం, శీలానగర్‌లోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. కాన్వెంట్ జంక్షన్‌లోని రైల్వే వంతెన వద్ద భారీగా నీరు చేరడంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. మత్స్యకారులు సముద్రములోకి వేటకు వెళ్లరాదని, ఇదివరకే వేటకు వెళ్లిన వారిని వెనుకకు రప్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌ను విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం మాదల పంచాయతీ బోరిగుడ గ్రామంలో పశువులను మేతకు తీసుకెళ్లిన సమయంలో పిడుగుపడటంతో గ్రామానికి చెందిన గుబ్బాయి రాజు మృతి చెందాడు. భారీ వరదల కారణంగా విఆర్.పురం మండలం అన్నవరం, అడివి వెంకన్నగూడెం వాగులు పొంగి 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా జడివాన కురిసింది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం ఘాట్ రోడ్‌ను తాత్కాలికంగా మూసివేశారు. మంగళవారం రాత్రి ఇంద్రకీలాద్రి పైనుండి చిన్న చిన్న కొండరాళ్లు పడడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. నందిగామ మండలం కూడలి పల్లెంపల్లి నుండి మధిర మండలం చిలుకూరు వద్ద కట్టలేరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గంపలగూడెం వద్ద కట్టలేరు వంతెన మునిగిపోవడంతో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. సుమారు 15 వేల ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగాయి.

ప్రకాశం బ్యారేజి నుంచి విడుదల చేసిన వరద నీరు

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో జగనన్న కాలనీ నీట మునిగింది. ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. టి.నరసాపురం మండలం మక్కినవారిగూడెం దుర్గమ్మ గుడి వద్ద జలవాగు, గంగినీడుపాలెం వద్ద ముగ్గురాళ్ల వాగుల ఉధృతికి టి.నరసాపురం - మక్కినవారిగూడెం, బండివారిగూడెం - మక్కినవారిగూడెం తదితర గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పట్టెన్నపాలెం సమీపంలోని వాగు ఉధృతికి జంగారెడ్డిగూడెం మండలానికి రాకపోకలు స్తంభించాయి. బలివే గ్రామపరిధిలోని తమ్మిలేరుపై తాత్కాలిక రహదారి వంతెనకు గండిపడటంతో వంతెనపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని సిరిపల్లి, నేదునూరు గ్రామాల్లోని పంటపొలాలు నీట మునిగాయి. ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో పంచాయతీ చెంతనే ఉన్న పెంకుటిల్లు కప్పు కూలిపోయింది. వద్దిపర్రు గ్రామంలో ఒక మహిళ ఇంట్లో ఉండగా ఇంటి పైకప్పు ఆమెపై కూలిపోవడంతో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి.

శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఒడిశాలో కురుస్తున్న వర్షాలతో మహేంద్రతనయలో 450 క్యూసెక్కుల వరద ప్రవాహం పెరిగింది. హిరమండలం గొట్టాబ్యారేజీలోకి 8,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదే స్థాయిలో దిగువకు వదులుతున్నారు. విజయనగరంలోని పలు లోతట్టు జలమయమయ్యాయి. తోటపల్లి కుడి కాలువకు బొబ్బిలి మండలం అలజంగి వద్ద గండిపడింది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి జడివాన పట్టుకుంది. ఉదయం నుంచి రాత్రి వరకు జడివాన కురవడంతో జనజీవనం స్తంభించింది. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సాగు ఊపందుకోనుంది. సుమారు 4.53 లక్షల ఎకరాల్లో పంటల సాగుకు సానుకూల వాతావరణం ఏర్పడింది.నెల్లూరులో మోస్తరు వర్షం కురిసింది.

ప్రకాశం జిల్లా, నల్లమల్ల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షం నీరు పోటెత్తడంతో జె. పుల్లలచెరువు గ్రామసమీపంలోని నెమలిగుండం పొంగిపొర్లుతోంది. ఈ వరద నీరు గుండ్లకమ్మ వాగు ద్వారా కంభం చెరువుకు చేరుతోంది. దోర్నాల-కర్నూలు ఘాట్ రోడ్డులో రోళ్లపెంట సమీపంలో బుధవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడ్డాయి. కర్నూలు నుంచి దోర్నాల, దోర్నాల నుంచి కర్నూలు వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. రోళ్లపెంట సమీపంలో రహదారిపై బండరాళ్లు పడటంతో పోలీసులు వాటిని తొలగించారు.గుంటూరు, పల్నాడు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. అమరావతి వద్ద పెదమద్దూరు వాగు పొంగి ప్రవహించింది. దీంతో విజయవాడ- అమరావతి మధ్యరాకపోకలు నిలిచిపోయాయయి. పల్నాడు జిల్లాలో దాదాపు 20 వేల ఎకరాల్లో పత్తి పంటకు నష్టం ఏర్పడింది.

శ్రీకాకుళంలో అధిక వర్షపాతం

శ్రీకాకుళం జిల్లా తమడ గ్రామంలో 145 మి.మీ, ఎచ్చెర్లలో 114, పైడిభీమవరంలో 90, విశాఖ జిల్లా రైల్వేస్టేషన్ పరిసరాల్లో 90మి.మీ, జూ ప్రాంతంలో 102, విజయనగరం గోవిందపురంలో 136 మి.మీ వర్షపాతం నమోదైంది. అనంతపురం, కడపలో అత్యల్పంగా 8 మి.మీ నమోదైంది. నెల్లూరులోనూ ఇదే పరిస్థితి.

ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

- ఎపి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధరబాబును ఆ సంఘం అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎనర్జీ అసిస్టెంట్లు మూడున్నరేళ్లుగా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. జిఓ 110, 127 ప్రకారం 010 ట్రెజరీ ఖాతా ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, రూ.10 లక్షల ఆర్థికసాయం చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు గాయపడిన వారికి రూ.5 లక్షల ఆర్థికసాయం చేయాలన్నారు. స్పష్టమైన సర్వీస్ రూల్స్, పదోన్నతి ఛానల్‌ను తక్షణమే ప్రకటించాలన్నారు. జాబ్‌చార్టు మేర విధులు నిర్వహించేలా చూడాలని కోరారు.

1,149 మందికి కారుణ్య నియామకాలు

- ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కరోనా సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి జిఓ 1473ను బుధవారం విడుదల చేశారు. కరోనా సమయంలో 2,917 మంది ప్రభుత్వ ఉద్యోగులు మరణించారని పేర్కొన్నారు. ఇందులో 2,744 మంది కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోగా, వీరిలో 1,488 మందికి నియామకం చేసినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 1,149 దరఖాస్తులకు కూడా కారుణ్య నియామకాల కింద గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులుగా నియమించాలని ఆదేశించారు. ఆగస్టు 18లోపు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేయాలని తెలిపారు. ఆగస్టు 24న నియామక పత్రాలు అందించాలన్నారు. సెప్టెంబరు 30న ఉద్యోగాల్లో చేరాలని ఆదేశించారు.

వెంటనే నియమించాలి : పిడిఎఫ్ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు

కారుణ్య నియామకాల కింద 1149 మందికి తక్షణమే నియామక ఉత్తర్వులు ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. కరోనాలో మరణించిన 2,917 మందికి కారుణ్య నియామకాలు ఇవ్వాల్సి ఉండగా శాఖల్లో ఖాళీలు లేకపోవడంతో పొందలేకపోయారని వివరించారు. ఈ అంశంపై గతంలో ముఖ్యమంత్రికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిడిఎఫ్ తరపున, ఉద్యోగ సంఘాల జెఎసి తరపున వన్‌టైం సెటిల్‌మెంట్‌గా నియామకాలివ్వాలని కోరామని తెలిపారు. అందులో భాగంగానే జిఓ 1473ను ప్రభుత్వం విడుదల చేసిందని వివరించారు.

ఎపి జెఎసి అమరావతి హర్షం

కారుణ్య నియమకాలకు సంబంధించి ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

మహిళా సంరక్షణ కార్యదర్శులకు పోలీస్ విధులు అప్పగించం : హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-అమరావతి : గ్రామ, వార్డు సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శులకు పోలీసుశాఖలో సాధారణ విధుల్ని అప్పగించబోమని జిల్లాల ఎస్‌పిలకు డిజిపి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణ తదితర సాధారణ విధులకు వినియోగించబోమని, ఆయా కేసుల దర్యాప్తులకు మహిళా పోలీసులు సహాయకారిగా ఉండాలన్న భాగాన్ని జిఓల నుంచి తొలగించాలని నిర్ణయించామని చెప్పింది. ఈ మేరకు ప్రభుత్వం తరపున హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ గుప్తా కౌంటర్ దాఖలు చేశారు. దీనిపై పిటిషనర్లు తమ వాదనలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి దుర్గాప్రసాదరావు, జస్టిస్ పివి జ్యోతిర్మయితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను ఆగస్టు రెండుకు వాయిదా వేసింది.

పోటెత్తిన గోదావరి

మొదటి పేజీ తరువాయి

గోదావరి నీటిమట్టం ఉంది. ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం వింజరం-ముత్యాలంపాడు మధ్యగల పాల వాగు కాజ్‌వే పైకి వరద నీరు చేరడంతో వింజరం, ముత్యాలంపాడు, కౌండిన్యముక్తి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గొమ్ముగూడెం గ్రామంలోని 253 కుటుంబాలు వరద భయంతో రావికుంట పునరావాస కేంద్రానికి తరలివెళ్లాయి. కుక్కునూరు-దాచారం మధ్యగల గుండేటి వాగు కాజ్‌వే ముంపుతో ఇప్పటికే తొమ్మిది రోజులుగా 14 గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి వరద మళ్లీ పెరగడంతో పశ్చిమగోదావరి జిల్లా ఆచంట, యలమంచిలి మండలాల్లోని లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆచంట మండలంలో లంక గ్రామాలకు పడవలపై రాకపోకలను నిలిపివేశారు. యలమంచిలి మండలం కనకాయలంక కాజ్‌వే నీట మునగడంతో ఆ గ్రామానికి పడవలపై తప్ప మరో రవాణా మార్గం లేకుండాపోయింది.

సదస్సులో అభివాదం చేస్తున్న నేతలు

10 తర్వాత సమ్మెలోకి

మొదటి పేజీ తరువాయి

అమలు పరిచే ఈ స్మార్ట్ మీటర్లను ఉద్యోగులంతా ప్రతిఘటించాలని కోరారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు మాట్లాడుతూ విద్యుత్ రంగంలోని ఉద్యోగుల సమస్యలపట్ల యాజమాన్యాలు, ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయన్నారు. విద్యుత్ రంగంలో 85వేల మంది ఉద్యోగులు వుండాల్సి వుండగా, కేవలం 50వేల ఉద్యోగులతో పనిచేయించుకుంటున్నారని అన్నారు. పనిభారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు కొత్త పిఆర్‌సిలోనైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి నాయకులు పి సుదర్శన్ రెడ్డి, వి సుబ్బారెడ్డి, వి శివయ్య, ఎం బాలకాశి, కట్టానాగరాజులు తదితరులు మాట్లాడారు. ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ చేపట్టిన ఆందోళనా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరుతూ తీర్మానాలు చేశారు. ఈ నెల 30న ప్రతి జిల్లా కేంద్రంలో ఇతర ఉద్యోగ, కార్మిక సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు, 31న డిమాండ్స్ డేగా అన్ని జిల్లాల కలెక్టర్‌లకు వినతి పత్రాలను ఇవ్వాలని తీర్మానించింది. అలాగే ఆగస్ట్ 2న అన్ని సర్కిల్ కార్యాలయాలు, ఉత్పాదక కేంద్రాల వద్ద, 7న తిరుపతిలోని ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు ధర్నాలు చేయాలని తీర్మానం చేశారు. 17న చలో విద్యుత్ సౌధను జయప్రదం చేయాలని కోరింది. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 10 తర్వాత సమ్మెలోకి వెళ్లేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చింది. సదస్సు అనంతరం ఇందనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్‌ను ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు.

10 నుంచి నిరవధిక సమ్మె , నేటి నుంచి ఆందోళనలు : ఎపి విద్యుత్ ఉద్యోగుల జెఎసి

విద్యుత్ సంస్థల్లోని అన్ని తరగతుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎపి రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(ఎపిఎస్‌పిఇ జెఎసి) వెల్లడించింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ పి చంద్రశేఖర్, సెక్రటరీ జనరల్ పి ప్రతాప్ రెడ్డి, కన్వీనర్ బి సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిఆర్‌సి-2022తో సహా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 16 నెలలు నుంచి విద్యుత్ సంస్థ యాజమాన్యాలకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాన్ని ప్రారంభించడం తప్ప వేరే మార్గం కనిపించడం లేదని పేర్కొన్నారు. జులై 27, 28 తేదిల్లో బ్యాడ్జిలతో భోజన విరామ సమయంలో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. 31న స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు వినతిపత్రాలు అందజేయడం, ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా సర్కిల్ కార్యాలయాలు, హెడ్‌క్వార్టర్లు, జోనల్ కార్యాలయాలు జనరేటింగ్ స్టేషన్లలో ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. ఆగస్టు 2,3 తేదీల్లో సర్కిల్ కార్యాలయాలు జనరేటింగ్ స్టేషన్లలో రిలే నిరాహార దీక్షలు, 4,5,7 తేదీల్లో నిబంధనల మేరకు పని వేళలు పనిచేయాలని పిలుపునిచ్చారు. 8న విద్యుత్ సౌధలో మహాధర్నా చేపట్టాలని పిలుపునిచ్చారు. 9వ తేదీన యాజమాన్యం ఇచ్చిన సిమ్‌కార్డులను తిరిగి ఇస్తామని వివరించారు. ఆగస్టు 10 నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు.

నేటి నుంచి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ టెన్త్, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు నోటిఫికేషన్, షెడ్యూల్ విడుదల చేసినట్లు ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టరు కెవి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఆగస్టు 31 వరకు అభ్యాసకుల నుంచి www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఎపిఒఎస్ఎస్ అడ్మిషన్ల ప్రక్రియపై ఓరియంటేషన్ ప్రోగ్రాంను తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ నెల 31 నుంచి ఆగస్టు 5 వరకు ప్రవేశాలకు సంబంధించి జిల్లాల్లోని వివిధ శాఖల అధికారులు, అధ్యయన కేంద్రాల నిర్వాహకులతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

ఎంటిఎస్ అమలు చేయాలని వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఎంటిఎస్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆప్కాస్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నూర్‌మహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి పవన్‌కుమార్, కోశాధికారి ఆర్ రజిని బుధవారం ఆప్కాస్ ఎమ్‌డి వాసుదేవరావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఈలోగా మినిమమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందరినీ కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని, మూడేళ్లు సర్వీస్ పూర్తి చేసుకున్న వెంటనే రెగ్యులరైజ్ చేసేలా ఉత్తర్వులివ్వాలని, ఈలోగా సమాన పనికి సమాన వేతనం, సమాన సౌకర్యాలు, సెలవులు అమలు చేయాలని కోరారు. రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ ప్లస్ డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఆప్కాస్ ద్వారా ప్రభుత్వశాఖలు, సంస్థలు, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 90 వేలకు పైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విద్యార్హతల ఆధారంగా రెగ్యులరైజ్ చేస్తామని, లేని పక్షంలో సమాన పనికి సమాన వేతనం ఇస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో వాగ్దానం చేశారని, ఆ హామీని అమలు చేయాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు.

పంటరుణాలు రద్దు చేయాలి

మణిపూర్ ఘటనలకు బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర సిఎం రాజీనామా చేయాలి : వడ్డే శోభనాద్రీశ్వరరావు

రైతుసంఘాల సమన్వయ సమితి సమావేశానికి హాజరైన నాయకులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతుల పంట రుణ బకాయిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక పర్యాయం రద్దు చేయాలని, రైతు రుణ ఉపశమన చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించేలా కృషి చేయాలని ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వరరావు కోరారు. రైతుల, కౌలురైతుల ఆత్మహత్యలు లేకుండా వారిని కాపాడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన రైతు సంఘాల సమావేశం జరిగింది. ఈ నెల 30న విజయవాడ పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే రాష్ట్ర సదస్సుకు ఆలిండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్, ఉపాధ్యక్షులు హన్నన్‌మొల్లా, ఎఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి ఎస్ రాజారామ్‌సింగ్, కెకెయు జాతీయ కార్యదర్శి రామీంద్రసింగ్ పాటియాల, ఎఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు సత్యవాన్, కాంగ్రెస్ కిసాన్‌సేన జాతీయ అధ్యక్షులు సుఖ్‌పాల్‌సింగ్ ఖైరా, ఎన్‌ఎపిఎం జాతీయ నాయకులు మేథాపాట్కర్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్, కిసాన్‌సభ జాతీయ కార్యదర్శి పివి సుందరరామరాజు, అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి అశోక్ ఘోయల్, ఎఐపికెఎస్ జాతీయ నాయకులు ఆర్ చంద్రశేఖర్ హాజరవుతారన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసానికి అయ్యే ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం ఎంతమాత్రం న్యాయసమ్మతం కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైన నిధులు మంజూరు చేయడంతోపాటు ఆదివాసీ గిరిజనులు, దళితులు, బాధిత ప్రజలకు ఇబ్బంది కలగకుండా పునరావాస పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించిన ఎంపి బ్రిజ్‌భూషణ్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, అందుకు నైతిక బాధ్యత వహిస్తూ అక్కడ సిఎం తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

బజాజ్ ఆటోలో ఎల్‌ఐసి వాటాల విక్రయం

ఓపెన్ మార్కెట్‌లో 2% ఈక్విటీల అమ్మకం

ముంబయి : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) ఓపెన్ మార్కెట్‌లో బజాజ్ ఆటోలో రెండు శాతం వాటాలను విక్రయించింది. బజాజ్ ఆటో లిమిటెడ్‌లోని తమ 147,12,999 షేర్ల నుంచి 89,77,945 ఈక్విటీ షేర్లకు తగ్గించుకున్నట్లు తెలిపింది. దీంతో పెయిడ్ అప్ కాపిటల్‌లోని వాటాలు 5.2 శాతం నుంచి 3.17 శాతానికి తగ్గాయని ఎల్‌ఐసి రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

పార్టీ ఎడ్యుకేషన్ సిరీస్ 7 వెలువడినది
పార్టీ ఎడ్యుకేషన్ సిరీస్ 7
పార్టీ నిర్మాణం
ప్రచురణ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ
పార్టీ నిర్మాణం
వెల : 20/-
ప్రచురణ
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), ఆంధ్రప్రదేశ్ కమిటీ
27-13-3, గవర్నర్‌పేట, విజయవాడ - 2, ఫోన్ నెం: 0866 2577202
ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2, సెల్ : 9490099061

ఎన్ఐఎది అబద్ధపు ప్రచారం

దుడ్డు ప్రభాకర్, శిరీష బంధువుల విమర్శ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్, మావోయిస్టు రామకృష్ణ భార్య కె శిరీషను ఎన్ఐఎ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంతోపాటు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి కుటుంబ సభ్యులతోపాటు విరసం నాయకులు తెలిపారు. బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుడ్డు ప్రభాకర్ భార్య కుసుమకుమారి, శిరీష బావ, విరసం నేత కళ్యాణరావు, విరసం రాష్ట్ర అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, కార్యదర్శి రివేరా, పిడిఎస్‌యు నాయకులు రామకృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ నెల 21న సాయంత్రం నాలుగు గంటల సమయంలో శిరీషను మఫ్టీలో ఉన్న పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారని తెలిపారు. ఆరోగ్యం బాగోలేదని చెప్పినా వినలేదని, మందులు తీసుకునే వ్యవధి కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ జీవితంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని చట్ట వ్యతిరేక కార్యకలాపాల పేరుతో అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. దుడ్డు ప్రభాకర్ కుల నిర్మూలన కోసం పోరాడుతున్నారని అన్నారు. ఇంట్లోంచి బలవంతంగా కిందకు తీసుకొచ్చి అనంతరం అరెస్టు చేశామని చెప్పారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. తీసుకెళ్లింది ఎవరో తెలియకపోవడంతో స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేస్తే అక్కడ సిఐ తెలిపారని పేర్కొన్నారు. ప్రజలందరూ చూస్తుండగా తీసుకెళ్లి ఆయన వద్ద ఆయుధాలు, సాహిత్యం దొరికాయని ఎన్ఐఎ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దుడ్డు ప్రభాకర్ తమ్ముడు వెంకట్రావు, కుమార్తె స్వాతి, కె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా గాంధారిలో తీసినది (వృద్ధ మహిళలు), ఇన్‌సెట్‌లో నాగరాజు

బాపట్ల ఫొటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ బంగారు పతకం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల ఫొటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ బంగారు పతకం లభించింది. వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ వారు, షట్టర్ బగ్స్ క్రియేటివ్ ఫోరమ్ యుఎఎ, వివిఎస్‌పిసియు ఎస్‌ఎ వారు సంయుక్తంగా నిర్వహించిన త్రీ కంట్రీ ఇంటర్నేషనల్ సర్క్యూట్ 2023లో బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ పివిఎస్ నాగరాజుకు బంగారు పతకం సాధించారు. ఈ విషయాన్ని ఆయన బుధవారం విలేకరులకు చెప్పారు. మణికర్ణిక ఆర్ట్ గ్యాలరీ ఝాన్సీ ఉత్తరప్రదేశ్ వారు, డ్రీం పెయింట్ బ్రష్ కలకత్తా వెస్ట్ బెంగాల్ వారు జులై 2023లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలలో రెండు బంగారు పతకాలు లభించాయన్నారు. నాగరాజుకు బాపట్ల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

గాజువాక కోర్టు కాంప్లెక్స్ వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోనసీమ జిల్లా మండపేటలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు

మహిళలకు రక్షణ కల్పించాలి

మణిపూర్‌లో అకృత్యాలపై రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అమానుష అత్యాచారాలను ఖండిస్తూ ఐద్వా, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. మోడీ మౌనం వీడాలి, దోషులను కఠినంగా శిక్షించాలి, మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని నినాదాలు చేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో సాహితీ స్రవంతి, యుటిఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తాళ్లరేవులో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కాజులూరులో ఎపి కౌలు రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరంలో సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మండపేటలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎల్‌ఐసి ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. చాగల్లులో హమాలీ కార్మికులు, నిడదవోలులో అంగన్‌వాడీ కార్మికులు నిరసన తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. భీమవరంలోని అంబేద్కర్ సెంటర్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యాన ధర్నా చేశారు. పోడూరు మండలం గుమ్మలూరులో అంగన్‌వాడీలు ర్యాలీ చేశారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దిబ్బగూడెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఏలూరులో మార్కెట్ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్, నిమ్మకాయల మోత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. విశాఖ జిల్లా గాజువాక కోర్టు కాంప్లెక్స్ వద్ద ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, గాజువాక బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యాన న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. మణిపూర్ హింసాకాండపై న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో వేమన విజ్ఞాన కేంద్రం, సాహితీ సంస్థ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన, వెంకటగిరిలో రైతుకూలి సంఘం, స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన నిరసన ర్యాలీ చేశారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం ముంగమూరు గ్రామంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పల్నాడు జిల్లా క్రోసూరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పలాసలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు.

సిపిఎం ఆధ్వర్యాన దీక్షలు

మణిపూర్ మారణకాండకు నిరసనగా విజయనగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ.. మణిపూర్‌లో గత మూడు నెలలుగా మారణకాండ జరుగుతున్నా శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రధాని మోడీ మౌనం వహించడం దుర్మార్గమన్నారు. వెంటనే మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం కల్పించాలని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

నైపుణ్య భారత నిర్మాణానికి నూతన విద్యా విధానం దోహదం

కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టివి కట్టమణి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

నైపుణ్య భారతావని నిర్మాణానికి నూతన విద్యా విధానం ఉపయుక్తంగా నిలుస్తుందని కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి టివి.కట్టమణి అన్నారు. నూతన విద్యా విధానం-2020 అమలు చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా విశాఖలోని దసపల్లా హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నైపుణ్యాలతో కూడిన యువతను తీర్చిదిద్ది సమాజానికి అందించడానికి నూతన విద్యా విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విధానంలో విద్యార్థి కేంద్రీకృతంగా బోధన జరుగుతుందన్నారు. విద్యా వ్యవస్థను పరిశ్రమలకు అనుసంధానం చేస్తూ అందుకు అనుగుణంగా యువతను సిద్ధం చేసే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సువిశాల తీర ప్రాంతం ఉందని, దీనిని అవకాశాల వేదికగా యువత మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన వర్సిటీ ఏర్పాటుకు 561 ఎకరాల భూమిని కేటాయించి తమకు అందించిందని, ప్రస్తుతం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ నిర్మాణానికి సంస్థ ఎంపిక జరుగుతోందని చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య టివి కట్టమణి

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రకటించిన వెంటనే ఆంధ్ర విశ్వవిద్యాలయం వంద శాతం కార్యరూపంలోకి తీసుకొచ్చిందన్నారు. శ్రీకాకుళంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిమ్మ వెంకట్రావు మాట్లాడుతూ.. తమ విశ్వవిద్యాలయం లో వివిధ పరిశ్రమల సహకారంతో నిర్వహిస్తోన్న కోర్సులు, నూతన విద్యా విధానం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తున్న అంశాలను వివరించారు. కార్యక్రమంలో విజయనగరంలోని జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య బి.వెంకటసుబ్బయ్య, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ డైరెక్టర్ డాక్టర్ శాలివాహన్, ఐఐఎం విశాఖపట్నం ప్రతినిధి ఆచార్య షమిమ్ జావేద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

APCOB
ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
హెడ్ ఆఫీస్: 27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్‌పేట, విజయవాడ-520002,
ఫోన్:95027 84857, 94918 15197

బహిరంగ వేలము

(డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార సంఘములు / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు)

డిక్రీదారు బ్యాంకు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, గన్నవరం బ్రాంచ్

1) ARC No.79/SOD/vij/2020 dt.31.12.2020 EP No.1365/915/43/VJA/2022

తీర్పు ఋణగ్రస్తులు : శ్రీ దామరాజు నాగ వీర వెంకట సత్యనారాయణ & శ్రీ దామరాజు రఘురామ్

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం తేది.22.06.2023 నాటికి రూ.22,56,956/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఆరు వేల తొమ్మిది వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తి సదరు స్థిరాస్తి వద్ద ఉ।। గం।। 11.30 ని.లకు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తుల వివరములు

బకాయిదారు పేరు/ చిరునామా	ప్రాంతము/ మండలం	సర్వే నెం. విస్తీర్ణము	షెడ్యూల్-ఎ సరిహద్దులు	షెడ్యూల్-బి సరిహద్దులు
1) శ్రీ దామరాజు నాగ వీర వెంకట సత్యనారాయణ, 2) శ్రీ దామరాజు రఘురామ్ డి.నెం.5-197, జి.ఎఫ్-4, శివరామ్ టవర్స్, వరుణ్ బజాజ్ షోరూమ్ ప్రక్కన, మెయిన్ రోడ్డు, పునాదిపాడు, కంకిపాడు,	కంకిపాడు, పునాదిపాడు, శివరామ్ టవర్స్, అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. జి.ఎఫ్-4, డోర్ నెం.5-197.	సర్వే నెం.312/6, 36.14 చ।।గ।।లు / 30.21 చ।।మీ।।లు. 847 చ।।అ।।ల ప్లింత్ ఏరియా & కామన్ ఏరియా మరియు 80 చ।।అ।।ల కార్ పార్కింగ్ ఏరియా అమ్మకం దస్తావేజు నెం.3239/2013, తేది.07.04.2013	తూర్పు : కాలవ కట్ట కొంతవరకు & హక్కుదారుని ఆస్తి కొంత భాగం; పడమర : చలపతి రాఘవయ్య యొక్క ఆస్తి; ఉత్తరం: చలవాది లక్ష్మీ నరసమ్మ యొక్క ఆస్తి; దక్షిణం: విజయవాడ - మచిలీపట్నం రోడ్డు	తూర్పు : మెట్లు & కారిడార్; పడమర : ఓపెన్ టు స్కై; ఉత్తరం: ఓపెన్ టు స్కై; దక్షిణం: ఓపెన్ టు స్కై

వేలము తేది సమయం : 03-08-2023, ఉ।। గం. 11.30 ని।।లకు ధరావత్తు : రూ. 10,000/- మాత్రమే

2) ARC No.203/SOD/Vijayawada/2022 dt.19.10.2022 EP No.1382/915/8/Gannavaram/2022

తీర్పు ఋణగ్రస్తులు : శ్రీ కోడేబోయిన శ్రీనివాస రావు & శ్రీమతి కోడేబోయిన నాగమణి

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం తేది.22.06.2023 నాటికి రూ.8,07,813/- (అక్షరాల ఎనిమిది లక్షల ఏడు వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు

పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తి ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, గన్నవరం బ్రాంచ్, కృష్ణా జిల్లా వద్ద ఉ।। గం।। 11.30 ని.లకు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తుల వివరములు

బకాయిదారు పేరు/ చిరునామా	ప్రాంతము/ మండలం	సర్వే నెం. విస్తీర్ణము	సరిహద్దులు	వేలము తేది సమయము	ధరావత్తు
శ్రీ కోడేబోయిన శ్రీనివాస రావు & శ్రీమతి కోడేబోయిన నాగమణి డి.నెం.41-1/5-42, ఇందిరా కాలనీ, కృష్ణలంక, విజయవాడ-520013	కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, అంపాపురం గ్రామము	సర్వే నెం.6/3, 6/4 & 83, ప్లాట్ నెం.44, 212 చ।।గజలు విస్తీర్ణం అమ్మకం దస్తావేజు నెం & తేది.2551/2014, తేది.08.08.2014	తూర్పు : ప్లాట్ నెం.59 లోని ఆస్తి; పడమర : ప్లాట్ నెం.45 లోని ఆస్తి; ఉత్తరం : 33 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణం : [illegible]	05-08-2023 ఉ।। గం. 11.30 ని।।లకు	రూ. 10,000/- మాత్రమే

[illegible]

9. బకాయి దారుడు పాట ముందురోజు సూర్యాస్తమయము లోపల తన ఋణమును పూర్తి పరిష్కారము కావించినచో పాట నిలిపి వేయబడును. ఆసక్తి కలిగిన పాటదారులు ఇతర వివరములకు సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్ : 94918 15197 మరియు బ్రాంచ్ మేనేజర్ గన్నవరం ఫోన్ : 95027 84857 వారి కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.

స్థలము : విజయవాడ
తేది : 27.07.2023
సం/- సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రార్ / ఓ.యస్.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ

ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద అమ్మకపు ప్రకటన
మెసర్స్ ఎంపీ సుగర్స్ & కెమికల్స్ లిమిటెడ్- ఇన్ లిక్విడేషన్
(సిఐఎన్: ఎల్24110ఏపి1988పిఎల్‌సి009291)
రిజిస్టర్డు ఆఫీసు: అయ్యపరెడ్డిపాలెంనాయుడుపేట్ మండలం, నెల్లూరు జిల్లా, ఏ.పి.-524126 ఇండియా

లిక్విడేటర్ ఆఫీసు: 29, 1వ అంతస్తు, ఎస్ఎన్ కాంప్లెక్స్, 14వ క్రాస్, 5వ మెయిన్ రోడ్, ఇ-బ్లాక్ ఎక్స్‌టెన్షన్, సహకార నగర్, బెంగళూరు-560094
మొబైల్: 9845002523/ 080-6844 6987, ఇ-మెయిల్: e-mail: plan@psri.in ; ip.empee@gmail.com
ఇన్‌సాల్వెన్సీ& బ్యాంక్రప్టసీ కోడ్ 2016 క్రింద ఇ-వేలం
ఇ-వేలం తేది& సమయం- గురువారం, 31 ఆగస్టు 2023న మ।। 03:00గం.ల నుండి సా।। 05:00గం.లు వరకు (ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

మెసర్స్ ఎంపీ సుగర్స్& కెమికల్స్ లిమిటెడ్ (ఇఎస్‌సిఎల్) యొక్క ఆస్తుల అమ్మకం- ఇన్ లిక్విడేషన్ (కార్పొరేట్ డెటర్) అనునది లిక్విడేటర్ చేత లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగంగా, తేది: 10.02.2023 నాటి గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి బెంచ్ వారిచే నియమించుట జరిగింది. అమ్మకం అనునది క్రింది సంతకందారుచేత ఇ-వేలం ప్లాట్‌ఫారం నేషనల్ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ఇఎస్ఎల్) ద్వారా, https://nesl.co.in/auction-notices-under-ibc/ వద్ద లింకు కలిగియుండి/ "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన మరియు "ఏవేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" చేపట్టబడుతుంది.

బ్లాక్	అసెట్స్ వివరాలు	రిజర్వు ధర (రూ.కోట్లలో)	ధరావత్తు మొత్తం (రూ. కోట్లలో)	పెంపుదల/ విలువ (రూ. కోట్లలో)
1	(1) నాయుడుపేట్ ఫ్యాక్టరీ- సుగర్& డిస్టిలరీ ఫ్యాక్టరీ ప్లాంట్& మిషనరీ& ల్యాండ్ (విస్తీర్ణం సుమారు 112ఎకరాలు) మరియు భవనము (2) అంబసముద్రం ఫ్యాక్టరీ- ల్యాండ్ (విస్తీర్ణం సుమారు 220 ఎకరాలు) మరియు భవనము కలిగియున్న సంబంధితులుగా కార్పొరేట్ డెటర్ యొక్క అమ్మకం (వివరాల కొరకు ఇ-వేలం ప్రక్రియ మెమోరండంను రెఫర్‌చేయండి).	60.00	6.00	0.25
2	నెల్లూరు జిల్లా, నాయుడుపేట్ మండలం, అయ్యపరెడ్డిపాలెం- 524126 వద్దగల ల్యాండ్ యొక్క స్థిరాస్తులు (విస్తీర్ణం సుమారు 112 ఎకరాలుతోసహా)& భవనము& ప్లాంట్& మిషనరీ) కలిగియున్న ఆస్తులన్నింటితోపాటు నాయుడుపేట్ సుగర్& డిస్టిల్లరీ యూనిట్ యొక్క అమ్మకం.	40.00	4.00	0.25
3	ముక్కూడల్ గ్రామం, అంబసముద్రం, తిరునెల్వేలి జిల్లా, తమిళనాడు వద్దగల ల్యాండ్ (విస్తీర్ణం సుమారు 220ఎకరాలు) మరియు భవనాలు కలిగియున్న అంబసముద్రం యూనిట్ అమ్మకం.	20.00	2.00	0.10
4	అయ్యపరెడ్డిపాలెం, నాయుడుపేట్ మండలం, నెల్లూరు జిల్లా-524126 వద్దగల ల్యాండ్ (విస్తీర్ణం సుమారు 120ఎకరాలు) [illegible]	25.00	2.50	0.10
5	అయ్యపరెడ్డిపాలెం, నాయుడుపేట్ మండలం, నెల్లూరు జిల్లా-524126 వద్దగల [illegible]	8.50	0.85	0.10
6	అయ్యపరెడ్డిపాలెం, నాయుడుపేట్ మండలం, నెల్లూరు జిల్లా-524126 వద్దగల [illegible]	6.50	0.65	0.10

[illegible]

తేది: గురువారం, 27 జులై, 2023
Regn No: IBBI/IPA-001/IP-P00245 /2017-18/10474
080 6844 6987 | ip.empee@gmail.com | psri@live.com | www.psri.in/escl/

సంపాదకీయం

నయవంచన

రాష్ట్రాభివృద్ధికి అత్యంత కీలకమైన విభజన హామీల అమలులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయవంచన ధోరణి మరో మారు స్పష్టమైంది. ఇప్పటికే ప్రత్యేక హోదాకు సున్నా చుట్టేసి, రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ ఉక్కును తెగనమ్మడానికి సిద్ధపడి నమ్మకద్రోహానికి నిలువెత్తు చిరునామాగా నిలిచిన బిజెపి మిగిలిన విభజన హామీలను తుంగలో తొక్కడానికి బరితెగించింది. పార్లమెంటు సాక్షిగా మంగళవారం నాడు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ రాష్ట్ర ప్రయోజనాలకు చెల్లుచీటి రాసేసినట్టు కుండబద్దలు కొట్టారు. కేంద్ర మంత్రి చేసిన ఈ ప్రకటనకు రాష్ట్ర బిజెపి నేతలు, ఆ పార్టీకి వంత పాడే ఇతరులు ఎటువంటి కొత్త భాష్యాలు, వింత వ్యాఖ్యలు చేస్తారో చూడాలి! వారే వంచనా శిల్పానికి తెరతీసినా రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల అభివృద్ధి బిజెపికి ఏమాత్రం పట్టవన్న విషయం సామాన్య ప్రజానీకానికి కూడా తేటతెల్లమైంది. కానీ, బిజెపి నేతలు ఆడమన్నట్టల్లా ఆడుతూ, వారెక్కిన పల్లకిని బహుభద్రంగా మోస్తున్న రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీల నేతలకు మాత్రం చీమ కుట్టినట్టైనా లేకపోవడం బాధాకరం!

కడప ఉక్కు సాధ్యం కాదంటూ, దుగరాజపట్నం పోర్టు కుదరదంటూ కేంద్ర మంత్రి తాజాగా చేసిన ప్రకటన రాష్ట్ర ప్రయోజనాలను, విభజన హామీలను పూర్తిగా విస్మరించినట్టే! ఈ రెండిటి నిరాకరణతో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (విభజన) చట్టంలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలన్నింటికి సున్నా చుట్టినట్టైంది. వైఎస్ఆర్ కడప జిల్లాల్లో ఏర్పాటు చేయవలసి ఉన్న ఉక్కు ఫ్యాక్టరీ సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) నివేదిక ఇచ్చినట్లు తాజా ప్రకటనలో మంత్రి చెప్పారు. ఈ నివేదిక తరువాత ఉక్కు ఫ్యాక్టరీ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి దాదాపు ఆరేళ్లయింది. ఇంతకాలం ఆ 'ఫోర్స్' ఏమిచేస్తోందో అర్థం కాదు! ఇప్పుడు కూడా ఆరేళ్ల కిందటి విషయాన్నే కేంద్ర మంత్రి సెలవిచ్చారంటే కీలకమైన ఉక్కు ఫ్యాక్టరీ పట్ల బిజెపి సర్కారు మోసపూరిత వైఖరిని అర్థం చేసుకోవచ్చు. దుగరాజపట్నం పోర్టు నిరాకరణకు చెప్పిన సాకు కూడా ఇటువంటిదే! పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది పార్లమెంటు. దాని ఆధారంగా చర్యలను చేపట్టింది కేంద్ర ప్రభుత్వం. చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యతా కేంద్రానిదే! దానికి భిన్నంగా 'నాకు నచ్చితేనే చేస్తా' అన్నట్లు వ్యవహరించడం ప్రజాస్వామ్య సూత్రాలను, రాజ్యాంగాన్ని బేఖాతరు చేయడమే!

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రానికి వరుసగా జరుగుతున్న అన్యాయాలపై ప్రజానీకంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజానీకం చేస్తున్న పోరాటం రెండు సంవత్సరాలకు పైగా కొనసాగుతోంది. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితులకు మొండిచేయి చూపడాన్ని నిరసిస్తూ ఇటీవలే సిపిఎం నేతృత్వంలో జరిగిన మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. ఇదే వైఖరి కొనసాగితే మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమించేందుకు గిరిజనులు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక హోదాను నిరాకరించి, అభివృద్ధి ఆశలను మొగ్గలోనే తుంచడంపై అసంతృప్తి నివురుగప్పిన నిప్పులా రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించి ఉంది. విశాఖ రైల్వే జోన్‌ను తిరస్కరించడం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంపై ఎక్కడికక్కడ అసంతృప్తి రగులుతూనే ఉంది. తాజా నిరాకరణలతో రాష్ట్రం పట్ల బిజెపి వైఖరి ఏమిటో మరింతగా స్పష్టమైంది. ఇప్పటికైనా రాష్ట్రంలోని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు దోబూచులాట ధోరణిని మానుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి. పార్లమెంటులోనూ, బయటా బిజెపి దుర్మార్గాన్ని ఎండగట్టాలి. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల నుండే ఆ నిలదీత ప్రారంభం కావాలి. దీనికి లోక్‌సభ ముందుకు ఇప్పటికే వచ్చి ఉన్న అవిశ్వాస తీర్మానం మంచి అవకాశం. రాష్ట్రాభివృద్ధి పట్ల వైసిపి, టిడిపిల చిత్తశుద్ధికి కూడా ఈ తీర్మానం గీటురాయిగా మారుతుంది.

మహనీయుని మాట

అధ్యయనం లేకుండా ఒక పరిష్కారం కనుగొనాలనుకునేవారు,
లేక ఒక ఆలోచనకు రావాలనుకునేవారు
కేవలం తెలివితక్కువ దద్దమ్మలు మినహా
మరేమీ కారు. అలా చేస్తే సరైన
పరిష్కారం లభించడం కానీ మంచి
ఆలోచనకు రావడం గానీ
జరగదన్న విషయం తెలుసుకోవాలి.

- మావో జెడుంగ్

మారుతున్న బెంగాల్ ముఖచిత్రం, పంచాయతీ ఫలితాల పాఠం

విశ్లేషణ

శామిక్ లాహిరి

పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల ఘర్షణల్లో ఘోరమైన హింసాకాండ జరిగిన విషయం ఇప్పుడు అందరికీ తెలుసు. అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో చనిపోయిన వారి సంఖ్య తప్ప ఆ మృతులు ఊరూపేరూ లేనివారు మాత్రమే. ఎంతమంది చచ్చిపోయారంటే అధికారులు, అధినేతలు తోచిన సంఖ్య చెబుతున్నారు. ముఖ్యమంత్రి 19 అంటే రాష్ట్ర ఎన్నికల అధికారీ షరామామూలుగా అదే అంటున్నారు. ఇక తృణమూల్ కాంగ్రెస్‌లో నెంబర్ టూ గా వుంటూ రాష్ట్రంలో చక్రం తిప్పుతున్న ఆమె మేనల్లుడు 15 మంది చనిపోయారని వేరే పాట పాడతాడు. పోలీసులేమో 48 మృతదేహాలు లభ్యమైనాయని కోర్టుకు నివేదిస్తారు. చివరగా 56 మంది ప్రాణాలు కోల్పోయినట్టు మీడియాలో సమాచారం వస్తుంది. బెంగాల్‌లో ఎంత అమానుషమైన ఘటన జరిగినా నిజంగా జరిగిన ప్రాణనష్టం కంటే అధికారిక లెక్కలు తక్కువే వుండటం పరిపాటి.

అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగపర్చి నిరంకుశంగా ప్రతిపక్షం గొంతు నొక్కడం బెంగాల్‌లో కొత్తేమీ కాదు. కాని ఈసారి రకరకాల పద్ధతులలో ఎన్నికల రిగ్గింగ్ పరాకాష్టకు చేరింది. తృణమూల్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని, గతంలో ఎన్నడూ ఎరగని స్థాయిలో గూండాయిజాన్ని, ధనబలాన్ని ఉపయోగించి పంచాయతీ ఎన్నికలను బూటకంగా మార్చేసింది. ప్రజలపై ఆయుధాలతో విరుచుకుపడి యాభై మందికి పైగా బలయ్యే పరిస్థితి కల్పించింది. అయితే ముఖ్యమంత్రికి మాత్రం ఇవన్నీ చాలా చిన్నచిన్న మామూలు విషయాలుగా కనిపిస్తాయి. చచ్చిపోయిన వారి కుటుంబాలకు రెండు లక్షల చొప్పున పరిహారం ప్రకటించి చేతులు దులిపేసుకుంటారు. రాష్ట్రం ఇప్పుడు క్రోనీ పెట్టుబడిదారీ రాజకీయ బ్రోకర్ల చేతుల్లో చిక్కింది. ప్రతిచోటా ప్రజలను కొల్లగొట్టడమే వారి పని. అది జరగాలంటే రాజకీయ అధికారం కావాలి. పంచాయతీ, మునిసిపాలిటీ, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థ, పోలీసు మిలటరీ అధికారులు, మీడియా వంటివన్నీ వుంటేనే అధికారం సాగుతుంది. కాబట్టి వీటిని ఎలాగైనా గుప్పిట్లో పెట్టుకోవాలి. ఇందుకు ఎవరు ఏ కాస్త ప్రతిఘటన చూపినా అణచిపారేయాలి. వాళ్ల మీద దాడులు చేయాలి. తప్పుడు కేసులు పెట్టాలి. శిక్షించాలి. దుష్ప్రచారాలు చేయాలి. డబ్బుతో ఓట్లు కొనడం, అదీ కుదరకపోతే బలవంతంగా లాక్కోవడం. మీడియాను కొనేసి ఏకపక్షంగా అబద్ధ ప్రచారాలు చేయడం, దాంతో ప్రజల బుర్రలు ఖరాబు చేయడం ఇదీ తంతు. ఇందుకోసం 56 కాదు వంద శవాలైనా పెద్ద లెక్క కాదు.

ఎవరీ మృతులు?

ఇంతకూ ఈ 56 మంది ఎవరు? పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఘట్టంలోనే తొమ్మిది మంది బలైనారు. మరికొన్ని మృతదేహాలు గుట్టుచప్పుడు కాకుండా మాయం చేయబడ్డాయి. ఎందుకంటే టిఎంసి తరపున బాంబులేయడానికి, దాడులు చేయడానికి కిరాయి గూండాలను తెచ్చుకుంటే వారు కాస్త ఆ ఘర్షణల్లో చనిపోయారు. వారందరి లెక్కలు తీయడం కుదరని పని. కేంద్ర బలగాలను సకాలంలో క్రమపద్ధతిలో మోహరించి వుంటే కొన్ని ప్రాణాలైనా నిలిచేవి. నామినేషన్ల దశలోనే ప్రతిపక్షాలను అడ్డుకోవాలనేది తృణమూల్ తరహా ప్రజాస్వామ్యం. తుపాకులతో విరుచుకుపడి తూటాల వర్షం కురిపించాలి. ఇన్ని చేస్తున్నా సిపిఎం కార్యకర్తలు ప్రదర్శనగా వచ్చి నామినేషన్లు వేస్తామంటే ఎలా ఊరుకుంటాం? ఎంత ధైర్యం? యువకుడైన మన్సూర్ ఆలం తృణమూల్ గూండాల చేతుల్లో హతమయ్యాడంటే తప్పు సిపిఎందే కాదా? మొదట్లో పోలీసులు చెప్పిన ఈ కథనే మీడియాలో కొందరు ప్రచారం చేశారు కూడా. భంగర్‌లో నామినేషన్లు వేసే సమయంలో గూండాలు బిడివో కార్యాలయంపై బాంబులు వేసి బీభత్సం సృష్టించారు. బిడివో కూడా పరిస్థితి దారుణంగా వుందని మొదట ఒప్పుకున్నారు. సిపిఐఎం, ఐఎస్ఎఫ్‌లకు చెందిన 101 మంది నామినేషన్లు వేయడానికి అవకాశమిచ్చారు. కానీ సాయంత్రానికి అంతా మారిపోయింది. నామినేషన్లు తిరస్కరించారు. క్రోనీ పెట్టుబడిదారుల కోసం పనిచేస్తున్న యంత్రాంగంలో వీరంతా భాగాలే.

మీడియా కుమ్మక్కు, మార్కెట్ ఏజన్సీలు

నిజానికి రాష్ట్ర గవర్నర్ మొదట్లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఎన్నికల కమిషనర్ నియామకానికి నిరాకరించారు. కాని ఆయన తర్వాత ఎవరి హుకుంతో మనసు మార్చుకుని ఆఘమేఘాల మీద తననే నియమించారో ఎవరికీ తెలియదు. నిజంగా ఆయన హింసాకాండను అడ్డుకోవాలనుకుంటే కేంద్ర నియమిత వ్యక్తిగా ఢిల్లీకి ఎందుకు పరిగెత్తలేదు? కావాలని బలగాలను పంపకుండా ఆలస్యం చేస్తున్న కేంద్రంతో ఎందుకు మాట్లాడలేదు? ఆర్భాటంగా అధికార దర్పంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తూ వృథాగా కాలం గడిపారెందుకు?

క్రోనీ పెట్టుబడిదారులు ప్రభుత్వంలోకి రాజకీయాలలోకి మాత్రమే గాక మీడియాలోకి కూడా పాకుతున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. మార్కెట్ శక్తుల చేతుల్లో చిక్కిన బెంగాలీ మీడియా ఆ పని చక్కగా చేసింది. వామపక్షాలు, వాటి మిత్రుల ఎన్నికల ప్రచార వార్తలు పూర్తిగా తొక్కిపట్టింది. తృణమూల్, బిజెపిలతోనే నింపేసింది. బిజెపి, వారి గవర్నర్ మాత్రమే ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నారన్న వాతావరణం సృష్టించింది. తృణమూల్ వ్యతిరేక ఓట్లను నేరుగా బిజెపికి బదలాయించడమే ఇక్కడ ఏకైక లక్ష్యం. మోసపూరితమైన బిజెపికి మళ్లీ ఊపిరి పోసే పని గవర్నర్, మీడియా భుజాలపై వేసుకున్నాయి. ఈ రెండు పార్టీల మధ్యనే నడిచే ద్విముఖ రాజకీయ చిత్రం రూపొందించేందుకు స్క్రిప్టు తయారుచేశాయి. పంచాయతీ నిధుల భారీ గల్లంతు, గ్రామీణ ఉపాధి పథకం నిధుల స్వాహా, ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో అంతులేని అవినీతి, రోడ్లు కాల్వల మరమ్మతుల సొమ్ము బొక్కేయడం వంటివన్నీ కప్పిపుచ్చడానికే ఈ ఎత్తులన్నీ.

అయితే ఈ రోజున క్రోనీ పెట్టుబడిదారులు కేవలం బిజెపి టిఎంసి రాజకీయ అధికారాలపైనే ఆధారపడి ఊరుకోవడం లేదు. అత్యంత ఖచ్చితమైన పద్ధతులలో ఎన్నికలను రిగ్గింగ్ చేయడం నేర్చుకున్నారు. ఐ పాక్ (ఇండియన్ పాక్), ఆప్కో (ఎపిసివో), పిఎఐ (పొలిటికల్ ఎనలిస్ట్స్ ఇండియా), రాజకీయ వ్యూహకర్త నిరంజన్, చాణక్య ప్రమోటర్స్ వంటి సంస్థలు ఎన్నికల ప్రక్రియ మొత్తం చేతుల్లోకి తీసుకుంటున్నాయి. క్రోనీల కొమ్ముకాసే పార్టీల తరపున వారే వ్యవహారాలు నడిపిస్తున్నారు. ఆరితేరిన డేటా ఎనలిస్టులు, స్టాటిస్టికల్ నిపుణులు, రచయితలు, గాయకులు, అడ్వర్టయిజింగ్ ఏజన్సీలు, ఇంకా కిరాయి సైన్యాలను నడిపే వ్యవస్థలను రంగంలోకి దింపుతున్నారు. మీడియాను కూడా వీరే మేనేజ్ చేస్తారు. ఉన్నతాధికారులు, పోలీసు ఆఫీసర్లు, పోలీసు స్టేషన్లు, బిడివోలు వీరి మంచిచెడ్డలు చూసుకుంటారు. ఈ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థుల జాబితాను చాలా వరకూ వీరే తయారుచేస్తారు. ఏ బూత్‌లలో మామూలుగా ఓటింగు జరగనివ్వచ్చునో ఆక్రమించి రిగ్గింగ్ చేయాల్సినవేవో వీరు సర్వే చేసి మరీ నిర్ణయిస్తారు. ఒకవేళ బూత్‌ను హస్తగతం చేసుకోవడం కుదరకపోతే ఓట్ల లెక్కింపు సమయంలో కేంద్రాలలో మాయ చేసేందుకు పథకాలు సిద్ధపరుస్తారు. ఈ వివిధ అధికార మీడియా, పోలీసు వ్యవస్థలు తమ విధి నిర్వహణ చేస్తూనే ఈ పనులు చేసిపెట్టినందుకు కావలసిన 'కవర్లు' అందుతాయి. డబ్బుతో అంతరాత్మలను కొనవచ్చునని ఈ ప్రభుత్వం నమ్ముతుంది. అందువల్లనే ఈ ఎన్నికల్లో పోలింగు సిబ్బందికి ఇవ్వాల్సిన అలవెన్సు ఈ సారి నగదు రూపంలో ముట్టింది. మామూలుగా ప్రతి ఎన్నికల నిర్వహణలోనూ కమిషన్ బ్యాంకు ఖాతాల ద్వారా ఈ సొమ్ము జమచేయడం పరిపాటి. మరి ఇటీవలి కాలంలో తొలిసారిగా ఇప్పుడే ఎందుకు నగదు పద్ధతి? ఎందుకంటే ఐప్యాక్ ద్వారా వారికి నమ్మకస్తులైన వ్యక్తులకు చేర్చడానికే ఇది అవసరమైంది. అయినా చాలామంది అధికారులు అమ్ముడవడానికి ఒప్పుకోలేదు.

> **ఇన్ని ఘోరాలు జరిగినా... హత్యలు, దుర్మార్గాలు, ఎన్నికల అక్రమాలు చెలరేగినా...వామపక్షాలు వాటి మిత్రుల ఓట్లు 12 శాతం పెరిగాయి. అన్ని రకాల అండదండలు గల జాతీయ పార్టీ ఓట్లు 16 శాతం తగ్గాయి. ఇది తృణమూల్‌కు ఏ మాత్రం మింగుడు పడలేదు. తనకు వ్యతిరేకంగా ఓటు చేసిన ప్రజలపై మరో మారు హింసాకాండకు పాల్పడింది. అయితే కొన్ని విషయాలు స్పష్టంగా రుజువైపోయాయి. గత పన్నెండేళ్లలో ఎన్నడూ లేనట్టుగా తృణమూల్ పునాదులు కదిలిపోయాయి. దాని గూండాలు చాలా చోట్ల ప్రజల ప్రతిఘటన ధాటికి తోక ముడవాల్సి వచ్చింది.**

పోలింగ్ రోజు కట్టుకథలు

ఇక మీడియా సంగతి. పోలింగ్ రోజున ఒక వైపున ఇంత బీభత్సం జరుగుతుంటే ఉన్నట్టుండి ఛానళ్లు గవర్నర్ హఠాత్ సందర్శనను లైవ్‌లో ఇవ్వడం మొదలుపెట్టాయి. ఆయన పోలింగ్ ప్రదేశాలకు వెళ్లి పరిశీలన జరపడమే చూపించాయి. ఎన్నికల రోజున వీధుల్లో పర్యటించడానికి గవర్నర్‌కు రాజ్యాంగ హక్కు లేదనేది అందరికీ తెలుసు. కాని ప్రభుత్వం గవర్నర్‌కు సకల లాంఛనాలు సమకూర్చి పర్యటనకు సహకరించింది. బిజెపి ప్రతినిధిగా వున్న గవర్నర్ ఒకవైపు, టిఎంసి అధికార ప్రతినిధి మరోవైపు టీవీ స్క్రీన్లను ఆక్రమించారు. ఆ ప్రతినిధి కూడా శారదా కుంభకోణంలో అరెస్టయి జైలులో వుండి వచ్చిన వ్యక్తి. రెండు పార్టీల మధ్యనే ప్రజల దృష్టిని కట్టడి చేసే ప్రయత్నం ఇది. దీనిద్వారా పోలింగ్ అక్రమాలను కప్పిపుచ్చడం మరో వ్యూహం. ఇందులో ఇన్ని శక్తులూ వ్యవస్థలూ కుమ్మక్కయ్యాయన్నమాట. ఇన్ని చేసినా ప్రజలు వామపక్షాలకు ఓటేస్తారేమోనన్న భయం ఇంకా వెంటాడుతుంది గనక లెక్కింపును కూడా తారుమారు చేయాలి. అందుకు ఐప్యాక్ వంటి ఏజన్సీలను రంగంలోకి దింపారు. అవేవీ దృష్టికి రాకుండా చేయాలంటే గవర్నర్, మీడియా కలసి నాటకం రక్తి కట్టించాలి. మరోవైపున గూండాలు పోలీసుల అండతో బ్యాలట్ పేపర్లు ఎత్తుకుపోవడం, ప్రతిపక్ష ఏజంట్లను తరిమేయడం చేస్తుంటే మీడియా ఫోకస్ మరోలా వుండటం మహా విపరీతం. సిపిఎం తరపున పోటీ చేసిన ఓ నిరుపేద బలహీన మహిళ చిన్న బాబును పాలక పార్టీ గూండాలు కిడ్నాప్ చేసి ఆమెను బెదిరించి తమ పార్టీలో చేరినట్టు ప్రకటింపజేసుకుంటే అది పెద్దవార్తగా మారింది. పోలీసులు ఆ బాబును విడిపించే ప్రయత్నం చేయడం లేదని ఒక్క మీడియా కూడా ప్రశ్నించిన పాపాన పోలేదు. ఇది కూడా ప్రజల చూపు మరల్చే కుట్రేనని చెప్పనక్కరలేదు. ఇన్ని దుర్మార్గాలు, దుస్తంత్రాలతో మొత్తం తారుమారు చేస్తూ మీడియా గ్రామసీమల్లో హరిత వెల్లువ వచ్చేసిందని ప్రచారం మొదలెట్టింది. తృణమూల్‌కు ఇంత బలముంటే ఇంకా రిగ్గింగ్‌లు, గూండాయిజం అవసరం ఏముంటుందని అనుకూల వ్యాఖ్యాతలు భజన మొదలెట్టారు. క్రోనీ పెట్టుబడి పాలన సాగే చోట ప్రజాస్వామ్యానికి పట్టిన దుర్గతి ఇది. ఈ దారుణ నేపథ్యంలో జులై 11న పంచాయతీ ఫలితాలు వెలువడ్డాయి. కాని ఎన్నికల కమిషనర్ కూడా ఎన్నికలు ముగిశాయని, ఇవి అంతిమ ఫలితాలని చెప్పగల స్థితి లేదు.ఏ అభ్యర్థికి తాము గెలిచామో లేదో తుది ఫలితంపై భరోసాలేదు. ఎందుకంటే ఫలితాలు వెలువడిన తర్వాత కూడా కోర్టుల ఉత్తర్వులపై కొత్త ఓట్లు తీస్తూనే వున్నారు. మీకు చెప్పిందే తుది ఫలితం కాదని విజేతలుగా ప్రకటించబడినవారికి చెబుతున్న స్థితి.

బలం పెరిగిన వామపక్షం, ప్రజల ప్రతిఘటన

ఇన్ని ఘోరాలు జరిగినా... హత్యలు, దుర్మార్గాలు, ఎన్నికల అక్రమాలు చెలరేగినా...వామపక్షాలు వాటి మిత్రుల ఓట్లు 12 శాతం పెరిగాయి. అన్ని రకాల అండదండలు గల జాతీయ పార్టీ ఓట్లు 16 శాతం తగ్గాయి. ఇది తృణమూల్‌కు ఏ మాత్రం మింగుడు పడలేదు. తనకు వ్యతిరేకంగా ఓటు చేసిన ప్రజలపై మరో మారు హింసాకాండకు పాల్పడింది. అయితే కొన్ని విషయాలు స్పష్టంగా రుజువైపోయాయి. గత పన్నెండేళ్లలో ఎన్నడూ లేనట్టుగా తృణమూల్ పునాదులు కదిలిపోయాయి. దాని గూండాలు చాలా చోట్ల ప్రజల ప్రతిఘటన ధాటికి తోక ముడవాల్సి వచ్చింది. రాత్రివేళ పోలీసులను దింపి తప్పుడు కేసులతో అరెస్టులకు పాల్పడిన పరిస్థితి. ఇన్ని దౌర్జన్యాలు జరిగినా వామపక్షం మిత్రుల ఓట్లు పెరిగి తృణమూల్ ఓట్లు తగ్గి బిజెపి గణనీయంగా పడిపోవడం అమ్ముడుపోయిన మీడియా అసలు రంగును బయిటపెట్టింది. కేవలం డబ్బుతోనే ప్రజలందరినీ కొనడం సాధ్యమయ్యేది కాదని తేలిపోయింది. నిరంకుశ దోపిడీ పాలన పునాదులను కదిలించడంలో ప్రజలు చిట్టచివరకు జయప్రదమయ్యారు. 2024 ఎన్నికల్లో బిజెపిని అది కాపాడుతున్న మేనత్త, మేనల్లుడి రాజ్యాన్ని, వారి అవినీతి సామ్రాజ్యాన్ని తొలగించే పోరాటం జరుగుతుంది. ఇక దాన్ని కూకటి వేళ్లతో పెకిలించే పోరాటం 2026లో వుంటుంది. ఒక అంధకార యుగం తర్వాత సూర్యోదయం రావడానికి ప్రజలు మరో మూడేళ్లు నిరీక్షించాల్సి వుంటుంది.

(వ్యాసకర్త మాజీ ఎం.పి)

★

మోడీని గద్దె దించండి! దేశాన్ని కాపాడండి!

వ్యాఖ్య

పి. అజయకుమార్

ఆగస్టు 9, 15 తేదీలకు ఒక ప్రత్యేకత వున్నది. మొదటిది దేశాన్ని విడిచి పొమ్మని (క్విట్ ఇండియా) బ్రిటీష్ పాలకులకు హెచ్చరిక జారీచేసిన రోజు. ఆ తరువాత జరిగిన పోరాటాలతో స్వాతంత్ర్యం సాధించిన రోజు రెండోది. క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ పాలన నుండి దేశానికి విముక్తి కల్పించాలని కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు 9కి పిలుపు ఇచ్చాయి. ఈ పిలుపు జయప్రదం కోసం జాతీయ సదస్సు తదుపరి రాష్ట్రంలో కృషి జరుగుతోంది. ఆగస్టు 9న భారీ సమీకరణతో విజయవాడతో పాటు మిగతా జిల్లా కేంద్రాల్లో మహా ధర్నాలు జరుగుతాయి. మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు. ఇది దేశవ్యాప్తంగా హోరెత్తనున్న బృహత్తర కార్యక్రమం.

మోడీని గద్దె దింపాలనే పిలుపు ఆగష్టు క్యాంపైన్‌తో ఆగిపోదు. 2024 ఎన్నికల్లో మోడీని ఓడించేవరకు ఇది కొనసాగుతుంది. ఆగస్టు 24న న్యూఢిల్లీలో జరిగే కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ సదస్సులో ఐక్య పోరాటాలకు పిలుపు వస్తుంది. దీనితో పాటు ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ మోడీని ఓడించడమే తమ లక్ష్యమని ప్రకటించాయి. దీని కోసం "భారత జాతీయ అభివృద్ధికర, సమ్మిళిత సంఘటన" (ఇండియా)ను ఏర్పాటు చేశాయి.

మోడీ మీదకు అందరూ ఎందుకు దండెత్తుతున్నారు? మోడీ ప్రభుత్వం వలన వచ్చిన ప్రమాదం ఏమిటి? ముఖ్యంగా కార్మికులు, ఇతర శ్రామిక వర్గాలకు బిజెపి మరలా అధికారంలోకి వస్తే వచ్చే ప్రమాదం ఎలా ఉంటుంది?

ఏమిటి ప్రమాదం?

మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మరలా తిరిగి అధికారంలోకి వస్తే దేశంలో ఏ ఒక్క ప్రభుత్వ రంగ సంస్థా మిగలదు. దానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మోడీ ప్రభుత్వానికి ప్రత్యేకమైన డిక్షనరీ ఉంది. దాంట్లో అర్థాలు వేరుగా ఉంటాయి. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలు వేళ్ళూనుకున్నాయి కాబట్టి దేశం తన కాళ్ళ మీద తాను నిలబడిందని, అదే స్వావలంబన అని మనందరికీ తెలుసు. మోడీ ప్రకటించిన ప్రభుత్వ రంగ సంస్థల విధానం ప్రకారం వ్యూహాత్మక, కీలక రంగాలతో సహా ఏ ఒక్క దానిలోనూ ప్రభుత్వం యజమానిగా ఉండదు. ప్రభుత్వ రంగ సంస్థలను కూలగొట్టే ఈ విచ్ఛిన్నకర విధానానికి స్వావలంబన (ఆత్మనిర్భర్) పేరు పెట్టడం మోడీకే చెల్లింది. ఇంత మోసకారి ప్రభుత్వం మరొకటి లేదు.

మోడీ విధానాల వలన లక్షలాది మంది ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు తమ ఉపాధి కోల్పోతారు. బిఎస్ఎన్ఎల్‌ను నిర్వీర్యం చేసి లక్ష మందికి మోడీ ప్రభుత్వం ఉద్వాసన పలికిన అనుభవం మన ముందు ఉంది. ప్రభుత్వ రంగం లేకపోతే సామాజిక తరగతులు తమ రిజర్వేషన్లు కోల్పోతాయి. సామాజిక న్యాయం కనుమరుగవుతుంది. లక్షల కోట్ల రూపాయల విలువచేసే ప్రజల ఆస్తులు ఇప్పటికే తెగబలిసిన అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ ధనికుల చేతుల్లోకి పోతాయి.

> **మోడీ విధానాల వలన లక్షలాది మంది ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు తమ ఉపాధి కోల్పోతారు. బిఎస్ఎన్ఎల్‌ను నిర్వీర్యం చేసి లక్ష మందికి మోడీ ప్రభుత్వం ఉద్వాసన పలికిన అనుభవం మన ముందు ఉంది. ప్రభుత్వ రంగం లేకపోతే సామాజిక తరగతులు తమ రిజర్వేషన్లు కోల్పోతాయి. సామాజిక న్యాయం కనుమరుగవుతుంది. లక్షల కోట్ల రూపాయల విలువచేసే ప్రజల ఆస్తులు ఇప్పటికే తెగబలిసిన అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ ధనికుల చేతుల్లోకి పోతాయి.**

మోడీ తిరిగి అధికారంలోకి వస్తే ముఖ్యమైన కార్మిక హక్కులు ఎగిరిపోతాయి. పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో 1, 2 లేదా 3 సంవత్సరాలు మాత్రమే ఉండే నిర్ధారిత కాల ఉద్యోగాలు ప్రవేశిస్తాయి. సమ్మె చేయటం అసాధ్యమవుతుంది. ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించే అధికారం యజమానుల సొంతమవుతుంది. పని గంటలు, సెలవులు తదితర హక్కుల అమలును నిలిపివేసే అధికారం ప్రభుత్వాలకు వస్తుంది. ఇక బానిసత్వమే కార్మికులకు శాశ్వతమవుతుంది.

మోడీ ప్రభుత్వం కాకుల్ని కొట్టి గద్దలకు వేస్తోంది. కార్పొరేట్ కంపెనీలకు ఆదాయ పన్ను 8 శాతం తగ్గించింది. అదే సమయంలో సామాన్య ప్రజలపై పెట్రోలు, డీజిలు, వంటగ్యాసు భారాలను 2023-24 సంవత్సరానికి రూ.3 లక్షల 40 వేల కోట్లు వేసింది. పాలు, బియ్యం, పప్పులు, ఉప్పుల ప్యాకింగ్‌ల మీద కొత్తగా 5 శాతం జీఎస్టీ పన్ను వేసింది. మోడీ అధికారంలోకి రాకముందు పీపా ముడి చమురు 107 డాలర్లు ఉండగా నేడు అది 78 డాలర్లకు తగ్గింది. కానీ మోడీ ప్రభుత్వ దోపిడీ వలన లీటరు పెట్రోలు రూ.71 నుండి రూ.111కు, డీజిలు రూ.67 నుండి రూ.99కు, వంటగ్యాసు రూ.410 నుండి రూ.1,127కు పెరిగింది. అతి తక్కువ వేతనాలతో జీవితాలను గడుపుతున్న కార్మికులు ఈ భారాలను మోయలేరు.

కార్మిక సంఘాలు సమర్పించిన కోర్కెల పత్రంలో ఉన్న ఏ ఒక్క డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం పరిష్కరించలేదు. కార్మికుల సమస్యలపై ప్రతి సంవత్సరం చర్చించి పరిష్కరించటానికి అవకాశం ఉన్న భారత కార్మిక మహాసభను గత 8 సంవత్సరాలుగా నిర్వహించడం లేదు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సంఘాలు అఖిల భారత సార్వత్రిక సమ్మెలు నిర్వహిస్తున్నాయి. అయినా వాటిని పిలిచి చర్చలు చేయాలన్న కనీస ఇంగిత జ్ఞానాన్ని కూడా మోడీ ప్రభుత్వం ప్రదర్శించలేదు. చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లయింది. ఈ ప్రభుత్వం కొనసాగితే సంపద సృష్టికర్తలైన కార్మికులకు ఎటువంటి భద్రత లేకుండా పోయి తీవ్ర నష్టం వస్తుంది.

ప్రభుత్వం చేతుల్లో ఉన్న మౌలిక సౌకర్యాలైన విద్యుత్తు, రైళ్లు, రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు తదితరాలు ప్రజల డబ్బుతో అభివృద్ధి అయ్యాయి. వాటిని కారుచౌకగా లీజుకు మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు అప్పజెప్పాలని నిర్ణయించింది. ఇప్పటికే మోడీ పాలనలో 149 మంది అత్యంత ధనవంతుల వద్ద రూ.100 లక్షల కోట్లు సంపద పోగు పడింది. అదే సమయంలో ఆర్థికంగా అడుగున ఉన్న 70 కోట్ల మంది ప్రజల వద్ద కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉంది. ఈ అసమానతలను తగ్గించాలని ప్రకృతి వనరులన్నీ ప్రభుత్వం చేతుల్లో ఉండాలని ఉన్న రాజ్యాంగ ఆదేశాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం పని చేస్తోంది. మోడీ ప్రభుత్వం కొనసాగితే ఈ అసమానతల కారణంగా ఆర్థిక సంక్షోభం పెరిగిపోయి శ్రామికుల జీవితాలు బుగ్గి అవుతాయి.

ఇంతకు ముందు ఎపుడూ లేనంతగా దేశంలో నిరుద్యోగం, ఆకలి పెరిగిపోతోంది. ఉపాధి, ఆకలి, కొనుగోలు శక్తి తదితర గణాంకాలను తారుమారు చేసి ప్రజలకు కనపడకుండా చేయాలని మోడీ ప్రభుత్వం చూస్తోంది. నిరుద్యోగం పెరిగే కొద్దీ ఉపాధిలో ఉన్న కార్మికులకు ప్రమాదం. ఉద్యోగులు-నిరుద్యోగులను విభజించి పబ్బం గడుపుకోవాలనేది మోడీ ప్రభుత్వ విధానం. మోడీ ప్రభుత్వం కొనసాగితే కార్మిక ఐక్యతకు భంగం కలుగుతుంది. బిజెపి, దాని అనుబంధ సంస్థలు మతం పేరుతో మైనార్టీలపై దాడులకు, హత్యలకు పూనుకుంటున్నాయి. మోడీ నాయకత్వంలోని బిజెపి...మైనార్టీలపై విద్వేషాలను రెచ్చగొడుతూ వారిపై మెజార్టీ మతస్తులలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నది. ఓట్ల కోసం మతాల మధ్య చిచ్చు రేపుతున్నది. సామాజిక తరగతులకు రక్షణ లేకుండా పోయింది. మైనార్టీలకు, సామాజిక తరగతులకు రక్షణ కావాలంటే మోడీ ప్రభుత్వాన్ని తప్పని సరిగా ఓడించి తీరాలి.

రాష్ట్రంలో కర్తవ్యం

రాష్ట్రంలో బిజెపి బలహీనంగా ఉంది కాబట్టి, దాని ప్రమాదం ఇక్కడ లేదనుకోవటం పొరపాటు. బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వైసిపి, టిడిపిలు బలపరుస్తున్నాయి. జనసేన ఏకంగా బిజెపి పంచన చేరింది. కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్ బిల్లులను పార్లమెంట్‌లో వైసిపి, టిడిపిలు బలపర్చాయి. రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు అనుకూలంగా ఈ రెండు పార్టీలు ఓట్లు వేశాయి. విద్యుత్, మునిసిపల్ సంస్కరణలను గతంలో టిడిపి బలపర్చింది. ఇపుడు మోడీ ప్రభుత్వం ఆదేశించిందే తడవుగా 5 లక్షలు దాటిన నగరాల్లో మొదటి దఫాగా ఇంటి పన్నులు పెంచమంటే, మొత్తం మునిసిపల్ పట్టణాల్లో పన్నులు పెంచి మోడీ పట్ల తన ప్రభు భక్తిని వైసిపి ప్రభుత్వం చాటుకుంది. మోడీ ఆదేశానుసారం వైసిపి ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలను అమలు చేసి విద్యుత్ చార్జీలను పదేపదే పెంచుతోంది. ప్రజలపై భారాలను మోపటంలో వైసిపి ప్రభుత్వం ముందడుగులో ఉంది.

దేశంలో బిజెపి, దాని అనుబంధ సంస్థలు మైనార్టీల పైన, వారి ప్రార్థనా స్థలాలపైన దాడులకు తెగబడుతుంటే ప్రజాస్వామ్యవాదులను అక్రమంగా అరెస్టులు చేసి జైళ్లపాలు చేస్తుంటే ...వైసిపి, టిడిపి, జనసేనలు కనీసం స్పందించడం లేదు. మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై నోరెత్తటం లేదు. ఈ మూడు పార్టీలు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి, మన రాష్ట్రానికి బిజెపి వలన వస్తున్న ప్రమాదాన్ని చూసీ చూడనట్లు నటిస్తున్నాయి. ఈ మూడు పార్టీల అవకాశవాదాన్ని ప్రజలు తిప్పికొట్టాలి.

(వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు)

జనవాక్యం

వరదలు, వర్షాల తరువాత...

గత కొద్ది రోజులుగా వరదలు, వర్షాలు విలయతాండవం చేస్తున్నాయి. వర్షం, వరదల వలన ఇళ్ల గోడలు దెబ్బతింటాయి. అవి కూలిపోయే ప్రమాదం ఉంది. అటువంటి ప్రదేశాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ నివసించగూడదు. గృహాలు నివాసానికి సురక్షితంగా ఉన్నాయని నిర్ధారణ చేసుకున్నాక లోపలికి వెళ్ళాలి. విద్యుత్ పరికరాలను తాకగూడదు. ముందుగా ఇంటి లోపల నిల్వ ఉండిపోయిన నీటిని బయటకు పంపించాలి. అక్కడ బ్లీచింగ్ చెయ్యాలి. తడిచిన వస్తువులను ఆరబెట్టాలి. ముఖ్యమైన డాక్యుమెంట్లని జాగ్రత్త పరచుకోవాలి. మంచి నీటి బావులు, బోరు బావుల చుట్టూ బ్లీచింగ్ జల్లాలి. ఆహారం వండడానికి, తినే ముందు చేతులు కడుక్కోవాలి. కూరగాయలు, పండ్లు, ముడి పదార్థాలను ఉడికించే ముందు సురక్షితమైన నీటితో కడగాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి. ఆహార పదార్థాలు వేడిగా ఉన్నప్పుడే భుజించాలి. తిరిగి యథాతథ పరిస్థితులు వచ్చే వరకు అందరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహాయకారిగా ఉండాలి.

- డి. జె. మోహనరావు,
ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న వరసాల శ్రీనివాసరావు

కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే మత విద్వేషాలు

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

75 ఏళ్ల స్వతంత్ర ఫలాలను, దేశ సంపదను అదాని, అంబానీలకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు బుధవారం నాటికి 895వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ విభాగ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో కోట్లాది మంది దారిద్ర్య రేఖకు దిగువకు నెట్టారని, ఈ విషయాన్ని ప్రపంచం మొత్తం గమనిస్తోందని అన్నారు. దేశ ప్రజల సొత్తు విశాఖ ఉక్కు అని, ఇది ఎవరి అబ్బ సొత్తు కాదని, ఈ పరిశ్రమను నిర్వీర్యం చేయాలని ప్రయత్నించిన వారంతా అధోగతి పాలయ్యారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ విభాగం కార్మికులు ఎస్.గోవిందరావు, జి.విశ్వేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, వి.రమణ, గంట రామారావు, ఎస్.ఈశ్వర రావు, రంగయ్య నాయుడు, సంతోష్, పి.వి.రమణ, సలాది శ్రీను, రామన్న పాల్గొన్నారు.

భవాని ద్వీపం టూరిజం కార్పొరేషన్ (బిఐటిసి), విజయవాడ

ప్రతిపాతన కొరకు అభ్యర్థన

విజయవాడ భవాని ద్వీపంలో క్లీనింగ్ మరియు ల్యాండ్ స్కేపింగ్ నిర్వహణ పని కొరకు మనిషి శక్తి సరఫరా కొరకు ప్రతిపాదనలు (ఆర్ఎఫ్‌పి) కొరకు అభ్యర్థన బిఐటిసి టెండర్లను ఆహ్వానిస్తుంది. ఆసక్తిగల దరఖాస్తుదారులు సంబంధిత డాక్యుమెంట్లతో 10.08.2023, సా. 5గం. చీఫ్ కార్యనిర్వాహక ఆఫీసర్, భవాని ద్వీపం టూరిజం కార్పొరేషన్, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్, ఆటోనగర్, విజయవాడ-7 లో దరఖాస్తు చేసుకోగలరు. టెండర్ ఫీజు రూ.5,000/- మరియు ఇఎమ్‌డి రూ.25,000/- సిఇఓ, బిఐటిసి కు డిడి చెల్లించగలరు. మరిన్ని వివరాలకు మా వెబ్‌సైట్ : **http://www.aptourisum.gov.in/tenders** యాక్సిస్ చేయగలరు.

సం/-

DIPRNo.2231PP/CL/ADVT/1/1/2021-22

సిఇఓ, బిఐటిసి, విజయవాడ.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బెంజ్ సర్కిల్ బ్రాంచి, విజయవాడ-520 010: విజయవాడ రీజియన్

TEL : 0866 - 2472608 E-MAIL : bmvija1567@centralbank.co.in

ఆవసరమైన అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద అవసరమైన అమ్మకపు ప్రకటన.

టు, **రుణగ్రహీతల చిరునామా: 1. మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ (పార్ట్‌నర్/హామీదారు: శ్రీ కనకమేడల ప్రేమ్ కుమార్)** తండ్రి శ్రీ.కనకమేడల వెంకటేశ్వరరావు ఆర్.ఎస్.నెం.184/5, 6, 7 &8, పెనమకూరు గ్రామం తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా 521 165. **2. మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ (పార్ట్‌నర్/హామీదారు: శ్రీ కనకమేడల క్రిష్ణ కిషోర్)**, తండ్రి శ్రీ.కనడమేడల వెంకటేశ్వర రావు, ఆర్.ఎస్.నెం.184/5, 6, 7 &8, పెనమకూరు గ్రామం తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా 521 165. **3. శ్రీ కనకమేడల ప్రేమ్ కుమార్ (మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ పార్ట్‌నర్/హామీదారు)** తండ్రి కనకమేడల వెంకటేశ్వర రావు, ముక్కొల్లుపాడు గ్రామం, నూజీవీడు మండలం, క్రిష్ణ జిల్లా-521201. **4. శ్రీ.కనకమేడల కృష్ణ కిషోర్ (మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ యొక్క పార్ట్‌నర్/హామీదారు)** తండ్రి కనమెడల వెంకటేశ్వరరావు నెం.1-40, పెనమకూరు గ్రామం తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా 521 165.

హామీదారుల చిరునామాలు : 1. కనకమేడల బెనర్జీ తండ్రి శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్, నెం.1-88, మెయిన్ బజార్, పెనమకూరు కృష్ణా జిల్లా 521165. **2. శ్రీమతి. కొరిటాల ప్రతిభా భారతి** భర్త శ్రీ కొరిటాల వెంకటసందీప్, నెం.1-18, ముక్కొల్లుపాడు గ్రామం, నూజీవీడు మండలం కృష్ణా జిల్లా 521 201. **3. శ్రీ. కనకమేడల లీలా కృష్ణ** తండ్రి శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్, నెం.1-40, పెనమకూరు గ్రామం తోట్లవల్లూరు మండలం కృష్ణా జిల్లా 521 165. **4. శ్రీ కొరిటాల వెంకట సందీప్** తండ్రి శ్రీ కొరిటాల శంకరరావు కొత్తూరు పౌల్ట్రీ ఫార్మ్స్, ముక్కొల్లుపాడు, నూజీవీడు మండలం, క్రిష్ణ జిల్లా-521201. **5. సూరపనేని హనుమంతరావు** తండ్రి శ్రీ వెంకట రామారావు డోర్.నెం.1-57, గరికపర్రు గ్రామం తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా 521 165.

సర్/మేడమ్స్,

విషయం: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ బ్రాంచ్, విజయవాడ తో మెసర్స్ బెనర్జీ పౌల్ట్రి యొక్క రుణ ఖాతాలు, **3334643996, 3340797471, 5107859397, 5107863700, 3867769092& 3820741229.**

మెసర్స్ బెనర్జీ పౌల్ట్రి ఫార్మ్స్ (పార్టనర్స్: శ్రీ కనకమేడల బెనర్జీ తండ్రి శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్ & శ్రీమతి కొరిటాల ప్రతిభా భారతి భర్త శ్రీ కొరిటాల వెంకట సందీప్) అనువారు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ బ్రాంచి నుండి దిగువ వివరాల ప్రకారం వివిధ రుణ సదుపాయాల పొందియున్నారు.

క్ర. సం.	లోన్ ఖాతా నం.	లోన్ రకం	మంజూరైన మొత్తాలు (రూ)	మంజూరు తేది	30.05.2022 నాటికి 13(2) నోటీసు మొత్తాలు	26.07.2023 నాటికి ముగింపు బ్యాలెన్స్
I	3127337270	సికెసిసి పౌల్ట్రి	2,25,00,000	30.05.2020	2,41,11,078	2,74,75,100
II	3821501220	CENT COVID19 Sahayata	22,50,000	30.05.2020	16,64,558	21,52,911
III	5107873582	FITL I MSME Restructure	6,81,117	29.05.2021	6,82,348	7,65,730
Iv	5107875830	WCTL I MSME Restructure	17,52,134	29.05.2021	17,55,302	20,16,093
		మొత్తం	2,71,83,251		2,82,13,286	3,24,09,834

పైపేర్కొన్న రుణ ఖాతాలకు తిరిగిచెల్లించుటలో షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తాకట్టుద్వారా సెక్యూర్డుగా సదరు రుణాలకు సంబంధించినది. మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ యొక్క రుణగ్రహీతలు/పార్ట్‌నర్స్ : **1. శ్రీ. కనకమేడల ప్రేమ్ కుమార్ తండ్రి శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు & శ్రీమతి. కనకమేడల కృష్ణ కిషోర్ భర్త కనకమేడల వెంకటేశ్వరరావు** బ్యాంకుకు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ యొక్క రుణగ్రహీతలు/పార్ట్‌నర్స్ : **1.శ్రీ.కనకమేడలప్రేమ్ కుమార్ తండ్రి శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు & శ్రీమతి. కనకమేడల కృష్ణ కిషోర్ తండ్రి కనకమేడల వెంకటేశ్వర రావు) మరియు హామీదారులు: 1. శ్రీ కనకమేడల బెనర్జీ తండ్రి. కనకమేడల కృష్ణ కిషోర్, 2. శ్రీమతి కొరిటాల ప్రతిభా భారతి భర్త కొరిటాల వెంకట సందీప్, 3. శ్రీ కనకమేడల లీలాక్రిష్ణ తండ్రి శ్రీ.కనకమేడల క్రిష్ణ కిషోర్, 4. శ్రీ.కొరిటాల వెంకట సందీప్ తండ్రి శ్రీ కొరిటాల శంకరరావు 5.శ్రీ సూరపనేని హనుమత రావు తండ్రి వెంకట రామారావు** గారు 02.06.2022 తేదీ నోటీసు ద్వారా చెల్లించాల్సిన మొత్తాన్ని రూ. 2,82,13,286/- (రూ. రెండు కోట్ల ఎనభై రెండు లక్షల పదమూడు వేల రెండు వందల ఎనభై ఆరు మాత్రమే) సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద జారీ చేయబడింది. 60 రోజుల్లోగా చెల్లింపులు చేయకుంటే, సెక్యూరిటీలను స్వాధీనం చేసుకోవడం ద్వారా బ్యాంకు తన హక్కులను వినియోగించుకునేలా నిర్బంధించబడుతుందని స్పష్టం చేసింది.

మెసర్స్ ప్రేమ్ కుమార్ పౌల్ట్రీ ఫామ్స్ & ఫీడ్స్ యొక్క రుణగ్రహీతలు/పార్ట్‌నర్స్: **1. శ్రీ. కనకమేడల ప్రేమ్ కుమార్ తండ్రి శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు & శ్రీమతి. కనకమేడల కృష్ణ కిషోర్ భర్త కనకమేడల వెంకటేశ్వరరావు మరియు హామీదారులు 1. శ్రీ..కనకమేడల బెనర్జీ తండ్రి కనకమేడల కృష్ణ కిషోర్ 2. శ్రీమతి కొరిటాల ప్రతిభ భారతి భర్త కొరిటాల వెంకట సందీప్, 3.శ్రీ.కనకమేడల లీలా కృష్ణ తండ్రి కనకమేడల కృష్ణ కిషోర్, 4.శ్రీ. కొరిటాల వెంకట సందీప్ తండ్రి.కొరిటాల శంకరరావు 5. శ్రీ.సూరపనేని హనుమంత రావు తండ్రి వెంకట రామారావు** వారు బ్యాంక్ ఒప్పంద బకాయిలను చెల్లించడంలో విఫలమయ్యారు, **17.08.2022**న ఇక్కడ షెడ్యూల్‌లో మరింత పూర్తిగా వివరించిన సెక్యూరిటీలను అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం నోటీసు ఇప్పటికే మీ అందరికీ ఫార్వార్డ్ చేయబడింది.

చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం, బ్యాంకు అదే విక్రయంపై ప్రభావం చూపుతుంది మరియు వడ్డీతో పాటు ఖర్చులు, ఛార్జీలు, ఖర్చులు మరియు బకాయి ఉన్న బ్యాలెన్స్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రహించవచ్చు. దీని ప్రకారం, క్రింది సంతకందారుడు ఇక్కడ షెడ్యూల్‌లో వివరించిన సురక్షిత ఆస్తులను విక్రయించాలని భావిస్తారు. **26.07.2023** తేదీ నాటికి పైన పేర్కొన్న రుణ ఖాతాలలో తిరిగి చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.3,24,09,834/- (రూపాయలు మూడుకోట్ల ఇరవై నాలుగు లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులు దానిపై.

31.08.2023న బహిరంగ వేలం అంటే ఈ-వేలం నిర్వహించడం ద్వారా విక్రయం జరగనుంది.

దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం షెడ్యూల్ పేర్కొన్న ఆస్తుల రిజర్వ్ ధరలు నిర్ణయించబడ్డాయి:

ఆస్తుల షెడ్యూల్

అమ్మకానికి తీసుకురావడానికి ఉద్దేశించిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి:

ఆస్తుల వివరణ

క్ర.సం.1: పూర్తి విస్తీర్ణం: ఎకరాలు 11.60 సెంట్లు

(1) బ్యాంకుకు ఇఎం క్రింద **శ్రీ.కనకమేడల లీలాక్రిష్ణ తండ్రి శ్రీ.క్రిష్ణ కిషోర్** వారిపేరునగల రిజిష్టర్డు డీడ్ నెం.3738/2000 ఆధారంగా క్రిష్ణ జిల్లా, నూజీవీడు మండలం, అన్నావరం గ్రామంవద్దగల ఆర్.ఎస్.నెం.538/2లోని ఎక 1.02 సెంట్ల విస్తీర్ణపు డోర్ నెం.5-89గల స్థలం మరియు పౌల్ట్రీ షెడ్ యొక్క ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ.కనకమేడల బెనర్జీ ఆస్తి, దక్షిణం: పొలిమెరా డొంక, తూర్పు: ఈ స్థలం& శ్రీ డి.రఘుబాబు మధ్య ఉమ్మడి దారిలో 21' వెడల్పు, పడమర: కె.లీలాక్రిష్ణ ఆస్తి.

(2) బ్యాంకుకు ఇఎం క్రింద **శ్రీ.కనకమేడల లీలాక్రిష్ణ తండ్రి శ్రీ.క్రిష్ణ కిషోర్** వారిపేరునగల రిజిష్టర్డు డీడ్ నెం.3738/2000 ఆధారంగా క్రిష్ణ జిల్లా, నూజీవీడు మండలం, అన్నావరం గ్రామంవద్దగల ఆర్.ఎస్.నెం.538/2లోని ఎక 0.56సెంట్ల విస్తీర్ణపు డోర్ నెం.5-89 గల స్థలం మరియు పౌల్ట్రీ షెడ్ యొక్క ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: డొంక, దక్షిణం: పొలిమెర డొండ, తూర్పు: కె.లీలాక్రిష్ణ ఆస్తి, పడమర: డొంక.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3)తో చదవబడిన నిబంధన 13(2) క్రింద ప్రకటన.

[illegible]

క్ర.సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారు పేరు	లోన్ ఖాతా నెం.	ఎన్‌పిఎ తేది & డిమాండ్ నోటీసు తేది	తేది నాటికి బకాయి మొత్తం రూ.లలో
1	[illegible]	1888081	ఎన్‌పిఎ తేది: 02.02.2023, డిమాండ్ నోటీసు తేది: 19.06.2023	19.06.2023 నాటికి రూ.32,09,811.78 [illegible]
2	[illegible]	7736740	ఎన్‌పిఎ తేది: 02.02.2023, డిమాండ్ నోటీసు తేది: 19.06.2023	19.06.2023 నాటికి రూ. 56,12,293.34 [illegible]
3	[illegible]	12187130	ఎన్‌పిఎ తేది: 05.05.2023, డిమాండ్ నోటీసు తేది: 23.06.2023	23.06.2023 నాటికి రూ. 38,29,413.60 [illegible]
4	[illegible]	13879019 & 7887776	ఎన్‌పిఎ తేది: 04.04.2023, డిమాండ్ నోటీసు తేది: 19.06.2023	19.06.2023 నాటికి రూ. 28,55,370.81 [illegible]

తేది: 26.07.2023, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కితాబులు సరే... సిబ్బంది ఏరి?

- సైన్యాన్ని వేధిస్తున్న అధికారుల కొరత
- ఖాళీగా ఉన్న 11 వేల పోస్టులు
- వైద్య సిబ్బందికీ లోటే

న్యూఢిల్లీ : కార్గిల్ అమర వీరులకు దేశ ప్రజలు ఘనంగా నివాళులు అర్పిస్తున్న తరుణంలో ఇప్పటికీ సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్న త్రివిధ దళాల పరిస్థితిని గురించి వింటే ఎవరికైనా ఆందోళన కలగక మానదు. ఎముకలు కొరికే చలిలో, ప్రతికూల వాతావరణంలో సైనికులు కంటికి రెప్పలా దేశాన్ని కాపు కాస్తుంటేనే మనం ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప వారి అవసరాలను పాలకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. సైన్యం, నౌకాదళం, వైమానిక దళంలో ఖాళీగా ఉన్న 11 వేల పైచిలుకు మేజర్, కెప్టెన్ వంటి యువ అధికారుల పోస్టులే త్రివిధ దళాల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఉదాశీనతకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక సమాచారం ప్రకారం భారత సాయుధ దళాలలో మేజర్, కెప్టెన్ సహా 11,266 ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2022లో ఖాళీగా ఉన్న 9,797 పోస్టులు ఆ తర్వాత మరింత పెరిగాయి. అధికారుల కొరత సాయుధ దళాలలోని మూడు విభాగాలనూ ఇబ్బంది పెడుతోందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ అంగీకరించారు. అయినప్పటికీ ప్రస్తుత సిబ్బంది అవసరాలకు సరిపోతారని చెప్పుకొచ్చారు. సైనిక దళంలో 2,094 మేజర్ ర్యాంక్ పోస్టులు, 4,734 కెప్టెన్ ర్యాంక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నౌకాదళంలో 2,617 లెఫ్టినెంట్ కమాండర్, ఆ కింది స్థాయి పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ఇక వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్ ర్యాంక్ కలిగిన 881 పోస్టులు, ఫ్లైట్ లెఫ్టినెంట్ ర్యాంక్ కలిగిన 940 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

వైద్య సిబ్బంది కూడా...

కేవలం మేజర్, కెప్టెన్ ర్యాంక్ అధికారుల పోస్టులే కాదు...వైద్య సిబ్బంది పోస్టులు కూడా ఖాళీగానే ఉన్నాయని మంత్రివర్యులు అంగీకరించారు. త్రివిధ దళాలలో 630 మంది వైద్యులు, 73 మంది దంత వైద్యులు, 701 మంది నర్సులను నియమించాల్సి ఉందని ఆయన తెలిపారు. వీటిలో సైన్యంలోనే అధిక ఖాళీలు ఉన్నాయి. ఆ దళంలో 598 మంది వైద్యులు, 56 మంది దంత వైద్యులు, 528 మంది నర్సుల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. నౌకాదళానికి 20 మంది వైద్యులు, 11 మంది దంత వైద్యులు, 86 మంది నర్సుల అవసరం ఉంది. ఇక వైమానిక దళంలో 12 మంది వైద్యులు, ఆరుగురు దంత వైద్యులు, 87 మంది నర్సులను నియమించాల్సి ఉంది.

కారణం ఏమిటి?

కోవిడ్ సమయంలో నియామకాలు తగ్గడమే సిబ్బంది కొరతకు కారణమని మంత్రి అజయ్ భట్ చెబుతున్నారు. మరోవైపు షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ద్వారా సహాయ సిబ్బంది నియామకాలు తగ్గిపోయాయని రక్షణ శాఖ అంటోంది. వాస్తవానికి సైన్యంలో అధికారుల నియామకాలను వేర్వేరు మార్గాల ద్వారా చేపడతారు. వీటిలో ఎస్ఎస్‌సీ ఒకటి. అక్కడ 11 నెలల పాటు శిక్షణ తీసుకున్న సిబ్బంది ఆఫీసర్ కేడర్‌లో చేరతారు. అనంతరం 10-14 సంవత్సరాలు సేవలు అందిస్తారు. సిబ్బంది కొరతపై లెఫ్టినెంట్ జనరల్ రామేశ్వర్ యాదవ్ వివరణ ఇస్తూ 'సర్వీసు నిబంధనలు కఠినంగా ఉంటాయి. ప్రతిరోజూ ప్రాణాలకు ప్రమాదమే. సైన్యంలో వేతనాలు, ప్రోత్సాహకాలు, పదోన్నతులకు అవకాశాలు వంటివి సివిల్ సర్వీసులలో మాదిరిగా ఆకర్షణీయంగా ఉండవు. ఇంకో విషయమేమంటే కార్పొరేట్ రంగంలో ఆకర్షణీయమైన జీతాలు, ప్యాకేజీలు లభిస్తాయి. సిబ్బంది కొరతకు ఇవే ప్రధాన కారణాలు' అని తెలిపారు. కాగా కొరతను అధిగమించేందుకు ప్రత్యేకమైన వ్యూహాలు ఏమైనా ఉన్నాయా అని మంత్రి భట్‌ను ప్రశ్నించగా అలాంటివేమీ లేవని బదులిచ్చారు. యూనిట్లలో కొరతను అధిగమించేందుకు కేంద్ర కార్యాలయాలలో పని చేసే స్టాఫ్ ఆఫీసర్ల నియామకాలను తగ్గించాలని సైన్యం యోచిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని రక్షణ శాఖ వివరణ ఇచ్చింది.

అధికారిక సమాచారం ప్రకారం 2022 నుండి ఇప్పటి వరకూ కేవలం 57 మంది మహిళా కేడెట్లను మాత్రమే నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్డీఏ) పరీక్ష ద్వారా నియమించారు. ఈ పరీక్షను యూపీఎస్‌సీ నిర్వహిస్తుంది. మహిళా కేడెట్ల నియామకం విషయంలో హర్యానా (19 మంది) మొదటి స్థానంలో ఉంది. తర్వాతి స్థానం ఉత్తరప్రదేశ్‌ది (12 మంది). ఎన్డీఏలో ఖాళీగా ఉన్న మొత్తం 57 మహిళా కేడెట్ల పోస్టులూ భర్తీ అయ్యాయని రక్షణ శాఖ తెలిపింది.

కార్గిల్ విజయోత్సవ దినం సందర్భంగా లడఖ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్మీ స్టాఫ్ మాజీ చీఫ్ వేద ప్రకాష్ మాలిక్‌ను పలకరిస్తున్న రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

అవసరమైతే నియంత్రణ రేఖ దాటేస్తాం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : అవసరమైతే నియంత్రణ రేఖ (ఎల్ఓసి) దాటడానికి కూడా భారత్ సంసిద్ధంగా ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. సాయుధ బలగాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, సరిహద్దు వెంబడి సైనికులు చేపట్టే ప్రతి చర్యకూ ప్రభుత్వం అండదండలుంటాయని ఆయన చెప్పారు. కార్గిల్ విజయ్ దివస్ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సైనిక దళాలు లఢఖ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాజ్‌నాథ్ ప్రసంగించారు. 1999లో కార్గిల్ యుద్ధం సమయంలో ఒకవేళ ఎల్ఓసి దాటలేదంటే..దానర్థం ఎల్ఓసిని దాటగలిగే సత్తా లేదని కాదు. ఎల్ఓసిని దాటగలిగేవాళ్లమే. దాటగలం కూడా. అవసరమంటూ ఏర్పడితే భవిష్యత్‌లో ఎల్ఓసిని దాటితీరుతాం కూడా' అని రాజ్‌నాథ్ అన్నారు.

దేశ గౌరవాన్ని కాపాడేందుకు నియంత్రణ రేఖను దాటడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఇందుకు ప్రజల మద్దతు కూడా అవసరమని కోరారు. అంతకుముందు అమరవీరుల స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి ఆయన నివాళి అర్పించారు. కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

పార్లమెంటులో ఎవరి బలమెంత?

- ప్రభుత్వానికి మద్దతుగా 356
- ప్రతిపక్షానికి మద్దతుగా 153
- తటస్థంగా 28

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంట్ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న ప్రధాని మోడీని సభకు రప్పించి 'మణిపూర్'పై మాట్లాడించేందుకే తాము 'అవిశ్వాస తీర్మానా'న్ని ఒక సాధానంగా ఉపయోగిస్తున్నామని ప్రతిపక్షాలు మొదటి నుంచీ చెబుతున్నాయి. అయితే ఈ తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో ఎలాగూ ప్రభుత్వమే గెలుస్తుందని అందరికీ తెలుసు. ప్రస్తుత లెక్కల ప్రకారం ప్రభుత్వానికి మద్దతుగా 356, ప్రతిపక్షానికి మద్దతుగా 153, తటస్థంగా 28 మంది ఉన్నట్లు సమాచారం.

మణిపూర్‌లో మారణకాండపై సభలో ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న ప్రతిపక్షాల సభ్యులు

మోడీ సర్కార్‌కు మద్దతుగా..

నరేంద్ర మోడీ ప్రభుత్వానికి 356 మంది సభ్యుల (లోక్‌సభ స్పీకర్‌తో కలిపి) మెజారిటీ ఉంది. అతిపెద్ద పార్టీగా బిజెపికి సొంతంగా 301 సీట్లు ఉన్నాయి. కూటమి భాగస్వాములుగా మద్దతుగా నిలుస్తున్న పార్టీల్లో శివసేన (షిండే)-13, రాష్ట్రీయ లోక్ జన్‌శక్తి పార్టీ (ఆర్ఎల్‌జెపి)-5, అప్నా దళ్ సోనీలాల్ (ఎడిఎస్)-2, లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్)-1, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్)-1, అల్ జారా?ండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు)-1, నేషనలిస్ట్ డెమోక్రటిక్ ప్రొగ్రసివ్ పార్టీ (ఎన్‌డిపిపి)-1, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్)-1, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి)-1, సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కెఎం)-1, మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)-1, ఇండిపెండెంట్లు (సుమలత, నవనీత్ కౌర్)-2 ఉన్నారు. అయితే ఎన్‌డిఎలో భాగస్వామిగా లేని ఏపిలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు వైసిపి, టిడిపి అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగానే ఉన్నాయి. వైసిపికి 22, టిడిపికి ముగ్గురు ఎంపిలు ఉన్నారు.

'ఇండియా'కు మద్దతుగా..

కాగా, కొత్తగా 26 పార్టీలతో ఏర్పడిన ప్రతిపక్ష కూటమి 'ఇండియా'కు 142 మంది సభ్యుల బలం ఉంది. కాంగ్రెస్‌కు 50 మంది ఎంపిలు ఉన్నారు. డిఎంకెకు 24, టిఎంసి 23, జెడియు 16, శివసేన (ఉద్ధవ్ థాకరే) 6, ఎన్‌సిపి (శరద్ పవార్) 4, సిపిఎం 3, ఎస్‌పి 3, ఐయుఎంఎల్ 3, జెకెఎన్‌సి 3, సిపిఐ 2, ఆప్ 1, జెఎంఎం 1, ఆర్ఎస్‌పి 1, విసికె 1, కేరళ కాంగ్రెస్ (మణి)కి ఒక ఎంపి ఉన్నారు. అయితే కూటమిలో లేని బిఆర్ఎస్ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చింది. ఆ పార్టీకి తొమ్మిది మంది ఎంపిలు ఉన్నారు. అలాగే ఎంఐఎంకు ఇద్దరు ఎంపిలు ఉన్నారు.

వీరు తటస్థం..

కాగా, తీర్మానంపై తటస్థంగా ఉన్నపార్టీలకు 28 మంది ఎంపిలు ఉన్నారు. బిజెడి 12 మంది, బిఎస్‌పి 9, శిరోమణి అకాలీ దళ్ (సాద్)-2, జెడిఎస్ 1, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్‌పి)-1, ఆల్ ఇండియా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎఐయుడిఎఫ్)-1, శిరోమణి అకాలీదల్ (అమృత్‌సర్) -1, స్వతంత్ర అభ్యర్థి హీరా శరణ్య ఉన్నారు.

ఐదు స్థానాలు ఖాళీ

ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అందులో ఇటీవలి అనర్హత వేటు పడిన రాహుల్ గాంధీ స్థానం కూడా ఒకటి ఉంది. ఘాజీపూర్, చంద్రాపూర్, పూణే, అంబాలా, వయానాడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

బిజెపితోనే వైసిపి, టిడిపి!

- అవిశ్వాస తీర్మానాన్ని వ్యతిరేకిస్తామన్న విజయసాయి
- మద్దతుగా నిలబడని గల్లా జయదేవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విజయసాయి (వైసిపి)

గల్లా జయదేవ్ (టిడిపి)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలన్నీ ఛీకొడుతుంటే రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షమైన టిడిపి మాత్రం మోడీ సర్కార్ మెప్పు కోసం వరితపిస్తున్నాయి. మణిపూర్ మారణకాండ నేపథ్యంలో కేంద్ర మంత్రిమండలిపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా..వైసిపి, టిడిపి రెండూ బిజెపి వైపే నిల్చున్నాయి. శాంతిభద్రతలు కేంద్ర హోంశాఖ చూసుకుంటుందని, ప్రభుత్వంపై అవిశ్వాసం అనవసరమని వైసిపి పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయి రెడ్డి అన్నారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ 'అంతా సవ్యంగా సాగుతున్నప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టాల్సిన అవసరం ఏముంది? ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నాం' అని ఆయన తెలిపారు. మణిపూర్ దేశ అంతర్గత భద్రతకు సంబంధించిన అంశమని, ఇది పూర్తిగా కేంద్ర హోంశాఖ పరిధిలో ఉంటుందన్నారు. ఇలాంటప్పుడు ఉభయ సభలను నిలిపివేయడం వల్ల ఉపయోగం లేదని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రతిపక్ష టిడిపి కూడా అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వలేదు. లోక్‌సభ స్పీకర్ అవిశ్వాస తీర్మానికి మద్దతు ఇచ్చే సభ్యులను నిలబడమని కోరినప్పుడు సభలో ఉన్న ప్రతిపక్ష ఎంపిలంతా నిలబడ్డారు. బిఆర్ఎస్ ఎంపిలు కూడా తమ స్థానాల్లో నిలబడి అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించారు. అయితే సభలో ఉన్న టిడిపి ఎంపి గల్లా జయదేవ్ మాత్రం తీర్మానానికి మద్దతుగా నిలబడలేదు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని అధికార, ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వనట్లు స్పష్టం అయింది.

మోంకాడా డే సభలో ప్రసంగిస్తున్న క్యూబా అధ్యక్షులు మిగ్వెల్ డియాజ్ కానెల్

ఒక ఎదురు దెబ్బ మహత్తర విజయంగా మారగలదు

- మోంకాడా డే సందర్భంగా క్యూబా అధ్యక్షుడి వ్యాఖ్యలు

హవానా : "ఒక ఎదురు దెబ్బ మహత్తర విజయంగా మారగలదు." అని క్యూబా అధ్యక్షులు మిగ్వెల్ డియాజ్ కానెల్ వ్యాఖ్యానించారు. క్యూబా జాతీయ ఐక్యతను దెబ్బ తీయడానికి అమెరికా ప్రయత్నించినంతకాలమూ ఎదురు దాడి చేయడానికి మోంకాడా వస్తూనే వుంటాడని ఆయన పేర్కొన్నారు. అమెరికా మద్దతుతో బాటిస్టా ప్రభుత్వం అనుసరించే నియంతృత్వానికి వ్యతిరేకంగా 1953 జులై 26 ఫైడెల్‌కాస్ట్రో, ఆయన సోదరుడు రాల్ కాస్ట్రో నేతృత్వంలో విప్లవకారుల బృందం కనివినీ ఎరుగని రీతిలో చేపట్టిన పోరాటాన్ని స్మరిస్తూ క్యూబా ప్రభుత్వం చేపట్టిన అధికారిక కార్యక్రమాలు బుధవారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో క్యూబా అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. ఆనాటి వీరోచిత విప్లవ పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ పోరాటం లాటిన్ అమెరికాలో అనేక తరాల సామాజిక పోరాట యోధులకు స్ఫూర్తినిచ్చిందని చెప్పారు. క్యూబాపై ఆరు దశాబ్దాలుగా సాగుతున్న అమెరికా ఆంక్షల కారణంగానే క్యూబా ఆర్థికాభివృద్ధి పరిమితమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శాంటియాగో డీ క్యూబాలో మోంకాడా గారిజన్ నగరంలో జాతీయ తిరుగుబాటు దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

సిఐటియు సంఘీభావం

మోంకాడా డే 70వ వార్షికోత్సవం సందర్భంగా క్యూబన్లకు డబ్ల్యుఎఫ్‌టియు అనుబంధ సంస్థ అయిన సిఐటియు సంఘీభావం తెలిపింది. క్యూబాపై యురోపియన్ పార్లమెంట్ జరుపుతున్న కొత్త దాడిని తీవ్రంగా నిరసించింది. క్యూబన్లపై దాడి చేయడానికి, వారు సాధించిన విజయాలకు విఘాతం కలిగించడానికి ఇయు చేస్తున్న ప్రయత్నాలను యురోపియన్ పార్లమెంట్ ఆమోదించిన కొత్త తీర్మానం మరింత పెచ్చరిల్లేలా చేస్తోందని విమర్శించింది. క్యూబా కార్మిక లోకానికి, ప్రజలకు సంఘీభావాన్ని పునరుద్ఘాటిస్తూ ఆ దేశంపై అమానవీయమైన రీతిలో సుదీర్ఘంగా అమలవుతున్న ఆంక్షలను బేషరతుగా ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. మోంకాడా డేని స్మరించుకుంటూ సంఘీభావ కార్యాచరణ చేట్టాల్సిందిగా తన సభ్యులకు పిలుపునిచ్చింది.

మోడీపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

కూటమికి లోక్‌సభలో తమ సంఖ్య గురించి తెలుసు. కానీ ఇది కేవలం సంఖ్యల గురించి మాత్రమే కాదు. ఇది న్యాయం కోసం. మణిపూర్ పోరాటం గురించి. మణిపూర్ సోదర, సోదరీమణులకు ప్రధాని నుంచి ఒక సందేశం వెళ్లాలి. మణిపూర్‌ని మరచిపోయాం. కాని ఈ దు:ఖ సమయంలో ఇండియా కూటమి వారికి అండగా నిలుస్తుంది. మేము వారి హక్కుల కోసం పార్లమెంటు లోపల పోరాడుతున్నాము. ఈ విషయం ఇకపై మణిపూర్ మాత్రమే కాదు కాబట్టి పార్లమెంటుకు వచ్చి జాతిని ఉద్దేశించి ప్రసంగించమని మేము పిఎం మోడీకి చెప్పాలనుకుంటున్నాము. కానీ అది ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపించింది. జాతీయ భద్రత, దేశ సమగ్రత దృష్ట్యా, ప్రధాని పార్లమెంట్ లోపల నుండి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించాలి" అని అన్నారు.

నోటీసులకు అనుమతి

వాయిదా అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే కేంద్రమంత్రివర్గంపై విశ్వాసం లేదని 198 (బి) కింద గౌరవ్ గొగోయ్ ఇచ్చిన అవిశ్వాస తీర్మాన నోటీసును స్పీకర్ ఓంబిర్లా అనుమతించారు. దీంతో గౌరవ్ గొగోయ్ తీర్మానాన్ని సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఈ తీర్మానంపై చర్చించేందుకు ఎంతమంది మద్దతు ఇస్తున్నారని స్పీకర్ సభ్యులను అడిగారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు తమ మద్దతు ప్రకటిస్తూ లేచి నిల్చొన్నారు. చర్చకు అవసరమైన మద్దతు లభించడంతో ఈ తీర్మానాన్ని స్పీకర్ అనుమతించారు. దీనిపై అన్ని పక్షాలతో చర్చించాక సమయం, తేదీ నిర్ణయిస్తామని ప్రకటించారు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో తీర్మానంపై చర్చ ఎప్పుడు ప్రారంభించాలన్నది నిర్ణయం తీసుకుంటారు. చర్చలో పాల్గొనేందుకు ఏయే పార్టీకి ఎంత సమయం ఇవ్వాలన్నది కూడా నిర్ణయిస్తారు. చర్చ ముగిసిన తర్వాత ప్రధాని మోడీ సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అనంతరం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. 2018 జూలై 20న మోడీ ప్రభుత్వంపై తొలి అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, 126 మంది సభ్యులు మాత్రమే అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, ఎన్‌డిఎకు 325 మంది ఎంపిలు మద్దతుగా నిలవడంతో మెజార్టీతో ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తరువాత మళ్లీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కోనుంది.

కొనసాగిన ఆందోళన

మణిపూర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. మరోవైపు దీనికి కౌంటర్‌గా అధికారపక్షం సైతం ఆందోళన కొనసాగించింది. దీంతో ఉభయ సభలు వాయిదాల పర్వం కొనసాగింది. పార్లమెంట్ ఉభయ సభలు 24వ కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకుని దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ సభ్యులంతా మౌనం పాటించారు. లోక్‌సభ ప్రారంభం కాగానే అనంతరం పక్ష పార్టీల ఎంపిలు వెల్‌లోకి దూసుకెళ్లి మణిపూర్ అంశంపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. వారి ఆందోళనల మధ్యే స్పీకర్ ప్రశ్నోత్తరాలను నిర్వహించారు. అయితే అధికార, ప్రతిపక్షాల ఆందోళనతో సభలో గందరగోళం నెలకొనగడంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో అవిశ్వాస తీర్మానాన్ని అనుమతించిన అనంతరం మళ్లీ ప్రతిపక్ష, అధికార పార్టీలు ఆందోళనకు దిగాయి. దీంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడగా, అటవీ సంరక్షణ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. జమ్మూ కాశ్మీర్‌లో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించిన బిల్లులను, గనులు, ఖనిజాలు అభివృద్ధి (నియంత్రణ సవరణ) బిల్లు, కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తరువాత సభను గురువారానికి వాయిదా వేశారు.

రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్

అటు రాజ్యసభ లోనూ ప్రతిపక్షాలు మణిపూర్ అంశాన్ని లేవనెత్తగా.. వారి ఆందోళనల నడుమే కొంతసేపు కార్యకలాపాలు కొనసాగించారు. ఆ తరువాత ప్రతిపక్ష సభ్యులకు పోటీగా అధికార పక్ష సభ్యులు కూడా నినాదాలు చేశారు. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతున్న సమయంలో మైక్ కట్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలు చేయడమేనన్న ఆయన.. చైర్మన్ అనుమతితో మాట్లాడుతున్నప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాని చెప్పారు. '267 కింద 50మంది నోటీసులు ఇచ్చినప్పటికీ మాట్లాడేందుకు అవకాశం రాలేదు. నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులకు భంగం కలిగించడమే. ఇది నాకు అవమానకరమే. వాళు నా ఆత్మగౌరవాన్ని సవాలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుందనుకుంటే.. అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ నేత ఖర్గే అలా మాట్లాడిన వెంటనే ప్రతిపక్షసభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యులు కూడా 'మోడీ మోడీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందరగోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని ప్రతిపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత, కేంద్ర మంత్రి పియూష్ గోయల్‌కు చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తిపోవడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. అనంతరం రాజ్యసభలో హిమాచల్‌ప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ తెగల (ఎస్‌టి) జాబితాలో హట్టీ కమ్యూనిటీని చేర్చడం కోసం రాజ్యాంగం (షెడ్యూల్డ్ తెగలు) ఆర్డర్ (మూడో సవరణ) బిల్లును రాజ్యసభ ఆమోదించింది. అనంతరం సభను గురువారానికి వాయిదా వేశారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్ విప్ జారీ...

ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటెయ్యాలని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంపిలందరికీ విప్ జారీ చేసింది. ఈ మేరకు బుధవారం రాజ్యసభ విప్ జోగినపల్లి సంతోష్‌కుమార్, లోక్‌సభ విప్ బిబి పాటిల్‌లు ఎంపిలకు విప్ జారీ చేశారు. ఎంపిలు అందరూ 26, 27, 28 తేదీల్లో సభకు హాజరై బిల్లుపై ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

ఇడిపై తీరు మారని కేంద్రం

- మళ్లీ సంజయ్ మిశ్రాయే కావాలట!
- పదవీ కాలం పొడిగింపునకు అనుమతి కోసం సుప్రీంకోర్టులో పిటీషన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సుప్రీంకోర్టు మెట్టికాయలు వేసినా.. కేంద్ర ప్రభుత్వం తీరు మారలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) డైరెక్టర్ సంజయ్ కుమార్ మిశ్రా పదవీ కాలం ఎన్నిసార్లు పొడిగిస్తారని, ఈ పదవికి మిశ్రా వంటి అర్హతలు ఉన్న ఉద్యోగి కనిపించలేదా అని ఈ నెల 11న సుప్రీంకోర్టు చీవాట్లు పెట్టినా.. మోడీ ప్రభుత్వానికి చెవికెక్కలేదు. ఈ నెల 31లోగా మిశ్రా బాధ్యతల నుంచి తప్పుకోవాలని, అతని స్థానంలో మరొకరి నియమించాలని కూడా ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయినా సరే.. మళ్లీ మిశ్రా పదవీకాలాన్ని పొడిగిస్తామని కేంద్రం సుప్రీకోర్టుకు తెలిపింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో పిటీషన్ వేసింది. మిశ్రా పదవీ కాలాన్ని అక్టోబర్ 15 వరకూ పొడిగించడానికి అనుమతించాలని ఈ పిటీషన్‌లో కేంద్రం కోరింది. ప్రస్తుతం జరుగుతున్న ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) మూల్యాంకనానికి మిశ్రా అవసరమని తెలిపింది. కేంద్రం వేసిన ఈ పిటీషన్‌ను బుధవారం జస్టిస్ బిఆర్ గవై ధర్మాసనం ముందుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తీసుకుని వచ్చారు. ఈ పిటీషన్‌ను అత్యవసర జాబితాలో విచారించాలని కోరారు.. గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు పిటిషన్‌ను విచారించడానికి ధర్మాసనం అంగీకరించింది. ఇడి డైరెక్టర్‌గా 2018 నవంబర్‌లో సంజయ్ కుమార్ మిశ్రా నియమితులయ్యారు. రెండేళ్ల తరువాత (60 ఏళ్ల వయసు వచ్చిన) ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ పదవీకాలాన్ని కేంద్రం పొడిగిస్తూ వస్తుంది. దీనిని సవాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు జయా ఠాకూర్, స్వచ్ఛంద సంస్థ కామన్ కాజ్‌తోపాటు పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీటిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం ఈ నెల 11న సంజయ్ మిశ్రా పొడిగింపు కుదరదని తీర్పు ఇచ్చింది. అయినా మరోసారి మిశ్రా పదవీకాలం పొడిగింపు కోరుతూ సుప్రీంకోర్టును కేంద్రం ఆశ్రయించింది.

లోక్‌సభలో 'అటవీ' బిల్లుకు ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభలో అటవీ సంరక్షణ సవరణ బిల్లు ఆమోదం పొందింది. బుధవారం లోక్‌సభలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ అటవీ సంరక్షణ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై బిజెపి ఎంపిలు దియా కుమారి, రాజు బిస్తా, వైసిపి ఎంపి బెల్లాన చంద్రశేఖర్, శివసేన (షిండే) ఎంపి భావన గావాలి మాత్రమే పాల్గొన్నారు. దీనిపై కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సమాధానం చెప్పారు. అనంతరం మళ్లీ బిజెడి ఎంపి భర్తృహరి మహతాబ్, బిఎస్‌పి ఎంపిలు రితీష్ పాండే, రాం శిరోమని వర్మ ఒక్కో నిమిషం మాట్లాడారు. అనంతరం బిల్లును ముజువాణి ఓటుతో ఆమోదించారు. బిల్లుపై చర్చ జరిగే సందర్భంలో ఆర్ఎస్‌పి ఎంపి ఎన్‌కె ప్రేమ్‌చంద్రన్ జోక్యం చేసుకొని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు. అవిశ్వాస తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు ఎటువంటి ప్రభుత్వ విధానపరమైన అంశాలపై సభలో చర్చ జరగరాదన్నారు. ప్రస్తుతం అవిశ్వాస తీర్మానం స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉందని, అటువంటప్పుడు విధానపరమైన అటవీ సంరక్షణ సవరణ బిల్లుపై ఎలా చర్చ నడుపుతారని ప్రశ్నించారు.

పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్

1,728 మంది బాల కార్మికులు అదృశ్యం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2022 జూలై 1 నుంచి 2023 జూన్ 30 వరకు ఏపిలో 1,728 మంది బాల కార్మికులు అదృశ్యమయ్యారని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 58,546 మంది బాల కార్మికులు అదృశ్యమయ్యారని పేర్కొన్నారు. అత్యధికంగా పశ్చిమ బెంగాల్‌లో 13,591 మంది బాల కార్మికులు కనిపించకుండాపోయారని, కాగా, రెండో స్థానంలో మధ్యప్రదేశ్‌లో 12,679 మంది బాల కార్మికులు అదృశ్యమయ్యారని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకలో 5,494 మంది, ఒరిస్సాలో 4,004 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 3,691 మంది, గుజరాత్‌లో 3,675 మంది, రాజస్థాన్‌లో 3,338 మంది, ఢిల్లీలో 3,117 మంది, ఉత్తరప్రదేశ్‌లో 2,788 మంది, తెలంగాణలో 74 మంది బాల కార్మికులు అదృశ్యమైనట్లు ఆమె తెలిపారు.

ఏపికి 17,907 మంది చిన్నారుల వలస

కాగా ఆంధ్రప్రదేశ్‌కు 17,907 మంది చిన్నారులు వలస వచ్చారని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి అన్నపూర్ణ దేవి తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఏపికి 2020-21లో 29,975 మంది, 2021-22లో 7,500 మంది, 2022-23లో 17,907 మంది చిన్నారులు వలస వచ్చారని మంత్రి తెలిపారు. తెలంగాణకు 2020-21లో 6,895 మంది, 2021-22లో 4,870 మంది, 2022-23లో 6,454 మంది చిన్నారులు వలస వచ్చారని తెలిపారు.



నెతన్యాహు చర్యలను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న ప్రజలు

ఇజ్రాయిల్‌లో డాక్టర్ల సమ్మె

- వార్తాపత్రికల మొదటి పేజీల్లో బ్లాక్ యాడ్స్
- న్యాయ వ్యవస్థపై దాడికి నిరసనగా ఆందోళనలు

జెరూసలేం : ఇజ్రాయిల్ న్యాయ వ్యవస్థపై మితవాద ప్రభుత్వం జరుపుతున్న దాడిని నిరసిస్తూ డాక్టర్లు 24గంటల సమ్మెను నిర్వహించారు. మంగళవారం నాటి వార్తాపత్రికల మొదటి పేజీలు బ్లాక్ యాడ్స్‌తో నిండిపోయాయి. న్యాయ వ్యవస్థ ప్రక్షాళన పేరుతో తీసుకువస్తున్న మొదటి విడత చర్యలను ప్రభుత్వం ధృవీకరించడంపై ఆందోళన జరుగుతోంది. ఈ చర్యలు న్యాయ స్థానాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ముప్పుగా పరిణమిస్తాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలను సుప్రీం కోర్టు సమీక్షించడానికి రద్దు చేస్తూ ప్రభుత్వం బిల్లు తీసుకువచ్చింది. ఆ బిల్లును సోమవారం పార్లమెంట్ ఆమోదించింది. బిల్లును నిరసిస్తూ ప్రతిపక్షాల సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. సుదీర్ఘకాలం దేశానికి ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నెతన్యాహు దేశాన్ని నియంతృత్వం దిశగా నడుపుతున్నారని విమర్శించారు.

ఇజ్రాయిల్‌లో నెలల తరబడి నిరసన ప్రదర్శనలు సాగుతున్నాయి. వేలాదిమంది వీధుల్లోకి వస్తున్నారు. సోమవారం రాత్రి పోలీసులతో ఆందోళనకారులు ఘర్షణ పడ్డారు. ఇది "ఇజ్రాయిల్ ప్రజాస్వామ్యం చీకటి దినం" అని ప్రధాన వార్తాపత్రికల మొదటి పేజీల్లో యాడ్ ప్రచురితమైంది. ఆందోళన చెందుతున్న హై టెక్ వర్కర్లుగా చెప్పుకుంటున్న గ్రూపు ఈ యాడ్‌లను ఇచ్చింది.

ప్రభుత్వం గనుక తన ప్రణాళికలతో ముందుకు వెళ్ళినట్లైతే, మిలటరీ రిజర్విస్ట్‌లు ఎవరూ తమ విధులకు హాజరు కాబోరని ఆందోళన జరుపుతున్న నేతలు చెప్పారు. దీనివల్ల ఇజ్రాయిల్ యుద్ధ సన్నద్ధత దెబ్బ తింటుందని మాజీ సైనికాధ్యక్షులు ఆందోళన చెందుత్నురు. అయితే అలా విధులకు రాని వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు సైన్యం తెలిపింది.

నెతన్యాహుపై తీవ్ర వ్యతిరేకత

తాజాగా తీసుకున్న నిర్ణయాలతో రాబోయే ఎన్నికల్లో ప్రధాని నెతన్యాహుకు విజయావకాశాలు దెబ్బ తింటాయని ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడైంది. ప్రధాన స్రవంతి లోని రెండు వార్తా ప్రసార సంస్థలు నిర్వహించిన సర్వేల్లో ఈ విషయం స్పష్టమైంది. తక్షణమే ఎన్నికలు నిర్వహిస్తే నెతన్యాహు పాలక సంకీర్ణానికి వచ్చే సీట్ల సంఖ్య 64 నుండి 52 లేదా 53కి పడిపోతుందని హెచ్చరించింది. ఆయన స్వంత లికుడ్ పార్టీకి 32 నుండి 28కి సీట్లు తగ్గుతాయని ఎన్12 న్యూస్ తెలిపింది. 25సీట్లే వస్తాయని రెషెట్ 13 సంస్థ పేర్కొంది.

మీకోసం

పన్నీరు ముక్కలను నీటిలో ఉడకబెట్టకుండా, కాసేపు వేడి నీటిలో ఉంచి తీస్తే మెత్తగా ఉంటాయి.

జీవన సౌరభం

అసమర్థులకు అవరోధాలుగా కనిపించేవి సమర్థులకు అవకాశాలుగా కనిపిస్తాయి.

చంద్రయాన్

అమ్మ పాడింది పాట
కమ్మనిది జోలపాట
ఉయ్యాలలో వేసింది
జాబిల్లిని పిలిచింది!

ఊసులాడగ రమ్మంటే
ఉలకని పలకని మామ
అందని అందాల మామ
రానంటాడు చందమామ!

నువ్వు రానంటే చూస్తా
ఆకాశ నౌకలో వస్తా
బాహుబలి రాకెట్ తెస్తా
నీ గుట్టు నే విప్పేస్తా!

పంతమే పెరిగిందోయి
సవాలు విసిరానోయి
చంద్రయాన్ మూడుతో
రోలర్ యంత్రం తోడు!

కొలది రోజులలో చేరి,
దేశ గౌరవం నిలుపుతా
మువ్వన్నె జండా తెచ్చి
నీ పైనే అలంకరిస్తా!

చంద్రయాన్ పయనం
విశ్వానికే విజయం
భారత వెలుగుల స్ఫూర్తి
జగాన నిల్పు కీర్తి!

- బెహరా ఉమామహేశ్వరరావు,
92900 61336.

తమాషా లెక్క

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన లెక్కలకు సరైన సమాధానం పక్కనే ఉన్న బాక్సులో రాయండి. ఆ తరువాత వాటి పక్కనే ఉన్న ఇంగ్లీషు అక్షరాలను కింద ఇచ్చిన బాక్సుల్లో సరిగ్గా రాసి తమాషా చూడండి. పక్కనే ఇచ్చిన బొమ్మ పేరు వస్తుంది. ట్రై చేయండి మరి.

4+2 = ☐ P
5+7 = ☐ Y
11-6 = ☐ P
9-7 = ☐ U
1+3 = ☐ P



6	2	4	5	12

నేను గీసిన బొమ్మ

- ఇండ్ల శ్రీనివాస్,
7వ తరగతి,
జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల,
మైదుకూరు,
కడప జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అమ్మానాన్నలకు దూరంగా ...

ఆరని మంటల్లో మణిపూర్ తల్లడిల్లుతోంది. ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయిపోతున్నాయి. కుటుంబాలన్నీ చెల్లాచెదురై పోతున్నాయి. రక్షణ లేని సమాజంలో లక్షలాది మంది ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. మహిళల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. కులం, మతం, జాతి అన్న తేడా లేకుండా జరుగుతున్న మణిపూర్ అంతఃఘర్షణల్లో కనిపించని మరో దారుణం.. వేలాదిమంది చిన్నారుల భవిష్యత్తు.. ఈ ఘర్షణల్లో అభం శుభం తెలియని పసివాళ్లు సమిధల్లాగ మిగిలిపోతున్నారు. ఇంఫాల్ పశ్చిమ జిల్లా లాంసాంగ్‌లో ఏర్పాటు చేసిన ఓ పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులది ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి కథ.

బుడిబుడి అడుగులు వేసుకుంటూ.. చేయి చేయి కలుపుకుని.. బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలన్న ఆశలతో విద్యార్థులు చేరే పాఠశాల ప్రాంగణం అది. కానీ ఇప్పుడు ఏ చిన్నారి ముఖం చూసినా ఏదో దిగులు కనపడుతోంది. పునరావాస కేంద్రంగా మారిపోయిన ఆ స్కూల్లో ఇప్పుడు కూడా పిల్లలున్నారు. మణిపూర్ వివిధ ప్రాంతాల నుండి వారంతా అక్కడికి చేరారు. తల్లిదండ్రులకు దూరంగా ఒక రోజు రెండు రోజులు కాదు.. నెలల తరబడి ఒంటరిగా జీవిస్తున్నారు. అసలు వాళ్ల అమ్మానాన్న బతికున్నారో లేదో తెలియని అయోమయ పరిస్థితి వారిది.

ఘర్షణల తాలూకూ భయాందోళనల మధ్య ఊరిని రక్షించుకోవాలని ఈ పిల్లల తల్లిదండ్రులు గ్రామాల్లోనే ఉండిపోయారు. 'గ్రామ రక్షణ వాలంటీర్లు'గా పగలు రాత్రి తేడా లేకుండా కాపలా కాస్తున్నారు. గ్రామాలకు దూరంగా తరలించబడిన బిడ్డలను తలచుకుంటూ అక్కడ ఆ తల్లులు కంటిమీద కునుకులేకుండా కాలం వెళ్లదీస్తున్నారు.

'మా అమ్మానాన్న ఇంకా గ్రామంలోనే ఉన్నారు. నాన్న గ్రామ రక్షణలో.. అమ్మ 'మేరా పైబీ' (మణిపూర్ అమ్మ) విధుల్లో నిమగ్నమయ్యారు. నేనొక్కదాన్నే ఇక్కడ ఉండిపోయాను' అంటూ ఫయెన్ గ్రామం నుండి పునరావాసానికి చేరుకున్న వల్లీ రోజ్ అనే బాలిక అంటోంది.

'మా తల్లి దండ్రులనే కాదు.. మా గ్రామాన్ని కూడా మేం వదులుకున్నాం. మా ఇంటికి, స్నేహితులకు దూరంగా వచ్చేశాం. ఇక్కడికి వచ్చాక నేను నిద్రపోయింది లేదు. వారంతా గుర్తుకు వస్తుంటే ఏడుపొస్తోంది. మా అన్నయ్య కూడా అమ్మానాన్నతో అక్కడే ఉండిపోయాడు. ఇద్దరు చెల్లెళ్లతో నేను ఇక్కడ ఆశ్రయం పొందుతున్నాను' అంటూ అదే గ్రామం నుండి వచ్చిన ఎలిజా చెబుతున్నప్పుడు దు:ఖంతో ఆ బాలిక మాటలు తడబడుతున్నాయి.

ఈ పునరావాస కేంద్రంలో ఆరు నెలల చిన్నారుల నుండి 15 ఏళ్ల పిల్లల వరకు ఆశ్రయం పొందుతున్నారు. స్కూలు పరిసర ప్రాంత గ్రామస్తులే ఈ పునరావాస కేంద్ర రక్షణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ కేంద్రానికి దూరంగా గ్రామంలో రక్షణ కోసం ఉండిపోయిన ఆ తల్లిదండ్రుల గురించి ఆరా తీస్తే..

'ఇక్కడ మాకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఏ మూల నుండి ఎవరు దాడికి వస్తారో తెలియదు. ప్రతి క్షణం అప్రమత్తతో ఉండాలి. ఈ అల్లర్లు ఎప్పటికి చల్లారుతాయో తెలియదు. అప్పటి వరకు మేం బతికి ఉంటామో లేదో.. కూడా తెలియదు. ఇంతటి అయోమయ పరిస్థితిల్లో చిన్న బిడ్డలను పునరావాస కేంద్రానికి తరలించాను' అంటూ ఎలిజా తండ్రి చెబుతున్న మాటల్లో, బిడ్డలకు దూరమైన ఆ తండ్రి ఆవేదన కనపడుతోంది.

'గ్రామాన్ని వదిలి నా ఒక్కగానొక్క కూతురు ఒంటరిగా పునరావాస కేంద్రంలో ఉంటోంది. బిడ్డను చూసి మూడు నెలలు కావస్తోంది. ఎప్పుడు కలుసుకుంటానో తెలియడం లేదు.. అసలు కలుస్తానో లేదోనని బెంగగా ఉంది' అంటూ వల్లీ రోజ్ తల్లి బిడ్డను తలుచుకుని చెబుతున్నప్పుడు ఆమె కళ్ల కన్నీటి సంద్రాలయ్యాయి.

ఈ పునరావాస కేంద్రంలోనే తలదాచుకుంటున్న 11 ఏళ్ల జాక్సన్ హురేమ్ కళ్లెదుటే ఓ గుంపు అతని ఇంటిని తగలబెట్టింది. 'ఆ భయానక పరిస్థితి నుండి నేను ఇప్పటికీ తేరుకోలేకపోతున్నాను' అంటున్న జాక్సన్‌కి ఐఎఎస్ కావాలన్నది కల. చదువులో చాలా చురుకుగా ఉండేవాడు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చదువు లేదు. అమ్మానాన్న దగ్గర లేరు. ఇళ్లు తగలబడిపోయి ఊరు కాని ఊరిలో అనాథలా ఆశ్రయం పొందుతున్నాడు. 10 ఏళ్ల రోజియాకి రాజకీయాలంటే చాలా ఆసక్తి. 'పెద్దయ్యాక మంత్రి అవుతాన'ని ఎన్నోసార్లు అమ్మానాన్నతో చెప్పేది. కానీ ఇప్పుడు ఆ చిన్నారి భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైంది. 'ఆ పిల్ల కళ్లెదుటే కొన్ని గుంపులు గ్రామాన్ని లూటీ చేశాయి. అడ్డుచెప్పిన వారిని కాల్చి చంపాయి. ఈ మారణహోమాన్ని ప్రత్యక్షంగా చూసిన రోజియా నిద్రల్లో కూడా భయంతో వణికిపోతోంది' అంటూ పునరావాస నిర్వహణ సభ్యుడు చెబుతున్నారు.

అమ్మ చేతి గోరుముద్దలు తింటూ.. నాన్న చేయి పట్టుకు నడవాల్సిన ఈ పసివారు.. ఇప్పుడు ఓ భయంకర పరిస్థితిలో చిక్కుకుపోయారు. యుద్ధం.. సంఘర్షణ.. దాడులు, అల్లర్లు.. ఎక్కడ ఏ విధ్వంసకర పరిస్థితులు తలెత్తినా.. అక్కడ.. ఆ సంఘటనలకు ఏ మాత్రం సంబంధం లేని అమాయక ప్రజలు బలైతే.. వారిలో మహిళలు.. పిల్లలు అనుభవించే వేదన ఊహలకందనిది.. ఒక పక్క తల్లులకు రక్షణ లేదు.. మరోపక్క బిడ్డల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారవుతున్న ప్రస్తుత మణిపూర్‌లో ఈ విధ్వంసకర మంటలు ఎప్పుడు చల్లారుతాయో.. ఈలోపు ఎందరి బతుకులు బుగ్గవుతాయో!

గతంలో అవిశ్వాస పరీక్ష ఎదుర్కొన్న ప్రధానులు!

న్యూఢిల్లీ: కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై లోక్‌సభలో కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గగోయ్ అవిశ్వాస తీర్మాన నోటీస్ ఇవ్వగా, స్పీకర్ దానిని ఆమోదించారు. దీనిపై చర్చ ఎప్పుడు నిర్వహించేది తగిన సమయంలో తెలియజేస్తానని స్పీకర్ ఓం బిర్లా బుధవారం లోక్‌సభకు తెలియజేశారు. మోడీ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడం ఇది రెండోసారి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రత్యక్షంగా ఎన్నికైన సభ విశ్వాసం చూరగొన్నంత కాలం ఏ ప్రభుత్వమైనా మనగలుగుతుంది. సభలో మెజార్టీ ఎంపీల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఆ ప్రభుత్వం పతనమవుతుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(3) ప్రకారం ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నికైన సభకు ప్రభుత్వం బాధ్యత వహించాలి. లోక్‌సభ విధివిధానాలు, ప్రవర్తనా నియమావళిలోని రూల్ 198 ప్రకారం లోక్‌సభ సమావేశంలో ఉండగా, ఉదయం 10 గంటలలోపు లిఖిత పూర్వకంగా అవిశ్వాస తీర్మాన నోటీసును ఎవరైనా సభ్యులు అంద జేస్తే, అందిన పదిరోజుల్లో దానిని స్పీకర్ సభకు చదివి వినిపించారు. స్పీకర్ చదివాక కనీసం 50 మంది లోక్‌సభ సభ్యులు ఆ తీర్మానానికి మద్దతు తెల పాలి. అప్పుడు ఆ తీర్మానంపై సభలో ఎప్పుడు చర్చ జరిపేది స్పీకర్ నిర్ణయిస్తారు.

అత్యధిక అవిశ్వాస తీర్మానాలు ఎదుర్కొన్న ప్రధాని ఇందిరా గాంధీ

స్వాతంత్ర్యానంతర భారత దేశ పార్లమెంటు చరిత్రలో ఇది 28వ అవిశ్వాస తీర్మానం. కాగా, మోడీ ప్రభుత్వం ఎదుర్కొంటున్న రెండో అవిశ్వాస తీర్మానమిది. పార్లమెంటులో మొట్ట మొదటి అవిశ్వాస తీర్మానం 1963లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వంపై ఆచార్య జె బి కృపలానీ ప్రవేశపెట్టారు. 1962 యుద్ధం ముగిసిన వెంటనే ప్రధాని చైనా విధానంపై ఆయన ఈ అవిశ్వాస తీర్మానాన్ని తెచ్చారు. జిసి మల్హోత్ర పుస్తకం' కేబినెట్ రెస్పాన్సిబిలిటీ టు లెజిస్లేచర్, కాన్ఫిడెన్స్, నో కాన్ఫిడెన్స్ మోషన్స్ ఇన్ లోక్‌సభ' (ప్రస్తుతం పార్లమెంటు డిజిటల్ లైబ్రరీలో ఉంది) ప్రకారం కృపలానీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ 21 గంటల 33 నిమిషాల సేపు సాగింది. (1963 ఆగస్టు 19-22). అనంతరం అవిశ్వాస తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టగా తీర్మానానికి అనుకూలంగా 62 ఓట్లు, వ్యతిరేకంగా 347 ఓట్లు వచ్చాయి. దీంతో ఆ అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఇందిరా గాంధీ 16 ఏళ్ల పాలనలో (1966-1977), (1980-1984 అక్టోబరు31న హత్యకు గురయ్యేవరకు) 15 అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు. స్వాతంత్ర్యానంతర భారత దేశంలో అత్యధిక అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్న ప్రధాని ఇందిరానే. మొదటి విడతలో 12 అవిశ్వాస తీర్మానాలను (1967లో అటల్ బిహారి వాజ్‌పేయి పెట్టిన తీర్మానంతో సహా), రెండో విడతలో మూడు అవిశ్వాస తీర్మానాలను ఆమె ఎదుర్కొన్నారు.

అవిశ్వాస తీర్మానంలో ఓటమి చెందిన ప్రధాని మొరార్జీ దేశాయ్

అవిశ్వాస తీర్మానం ద్వారా పతనమైన ప్రభుత్వాలు

ఆరవ లోక్‌సభలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ద్వారా పతనమైంది. మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా ప్రభుత్వం రెండు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొంది. మొదటి దానిలో మొరార్జీ నెగ్గారు. రెండో అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తి కాక ముందే ఆయన ప్రభుత్వం రాజీనామా చేసింది. వైబి చవాన్ (కాంగ్రెస్-ఐ) ఆ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ 'ఈ ప్రభుత్వం పట్ల అన్ని తరగతుల ప్రజలూ విశ్వాసాన్ని కోల్పోయారు' అని పేర్కొన్నారు. దానిపై చర్చ పూర్తికాక ముందే 1979 జులై 15న దేశాయ్ తన రాజీనామా లేఖను రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి సమర్పించారు.

స్వాతంత్ర్యానంతర భారత పార్లమెంటు చరిత్రలో ఎక్కువ మంది ప్రధానులు అవిశ్వాస పరీక్షను ఎదుర్కొన్నవారే. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహా రావు మూడేసి సార్లు అవిశ్వాస పరీక్షను ఎదుర్కోగా, మొరార్జీ దేశాయ్, ఎబి వాజ్‌పేయి రెండేసి సార్లు, జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ఒక్కొక్కసారి ఎదుర్కొన్నారు. చరణ్ సింగ్, విపి సింగ్, చంద్రశేఖర్, హెచ్‌డి దేవగౌడ, ఐకె గుజ్రాల్ ఎలాంటి అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కోలేదు.

పివి నరసింహారావు మూడు అవిశ్వాస పరీక్షల నుంచి గట్టెక్కారు. అయితే, మూడవ అవిశ్వాస తీర్మానంపై ఆయన నెగ్గిన తీరు వివాదాస్పదమయింది. 1993 జులైలో సిపిఐ(ఎం) సభ్యులు అజయ్ ముఖోపాధ్యాయ ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానం 251-265 ఓట్ల తేడాతో వీగిపోయింది. ఏడాది తరువాత జెఎంఎం ఎంపీలకు ముడుపులు ముట్టజెప్పి అవిశ్వాస పరీక్షలో నెగ్గుకొచ్చారని తేలింది. 1998లో పివి నరసింహారావు వర్సెస్ సిబిఐ కేసులో పార్లమెంటేరియన్లు సభలో చేసే ఉపన్యాసాలు, ఓటింగ్ ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ ఉన్నందున తాము ఏమీ చేయలేమని సుప్రీం కోర్టు చేతులెత్తేసింది.

మోడీకి ముందు చివరి బిజెపి ప్రభుత్వానికి నేతృత్వం వహించిన వాజ్‌పేయికి వ్యతిరేకంగా 2003లో సోనియా అవిశ్వాస తీర్మానాన్ని తెచ్చారు. ఆ తీర్మానం 125 ఓట్ల తేడాతో వీగిపోయింది. వాజ్‌పేయి 1996లో , 1998-99లో స్వల్ప కాలం పాటు అధికారంలో ఉన్నారు. తరువాత 1999 -2004 మధ్య ప్రధానిగా ఉన్నారు. 1999 ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన అవిఋ్వాసతీర్మానం ఒక్క ఓటు తేడాతో నెగ్గడంతో ఆయన ప్రభుత్వం కుప్పకూలింది. తగినంత సంఖ్యా బలం లేని కారణంగా ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతిపక్షాలు విముఖత చూపడంతో 12వ లోక్‌సభ అర్ధంతరంగా రద్దయింది.

నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో రెండోసారి అవిశ్వాస పరీక్ష ఎదుర్కొంటున్నారు. 2018లో మొదటి సారి చాలా మంది సభ్యులు ఒకే విధమైన అవిశ్వాస తీర్మాన నోటీస్‌లు ఇవ్వగా లాటరీ పద్ధతిలో కేశినేని శ్రీనివాస్ (తెలుగుదేశం) తీర్మానాన్ని ఎంపికచేశారు. 12గంటల పాటు చర్చ తరువాత 199 ఓట్ల తేడాతో ఆ తీర్మానం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 126 మంది, వ్యతిరేకంగా 325 మంది ఓటు చేశారు. చర్చ సందర్భంగా 'మైనార్టీలపైన, మహిళలపైన నేరాలు పెరుగుతుంటే ప్రధాని మోడీ మౌనం వహిస్తున్నారని' విమర్శించిన రాహుల్ గాంధీ, తన ప్రసంగం అయిపోగానే ప్రధాని మోడీ సీటు దగ్గరకు వెళ్లి ఆయనను ఆలింగనం చేసుకోవడం పలువురిని ఆశ్చర్యపరచింది. రాఫెల్ కుంభకోణం, వివాదాస్పద నోట్ల రద్దు వంటి వాటిపైన ప్రతిపక్షాలు మోడీ ప్రభుత్వాన్ని ఆనాడు ఎండగట్టాయి.

మహిళల మిస్సింగ్ కేసుల్లో

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ టాప్

- ఏపిలో 30,196 మంది అదృశ్యం
- తెలంగాణలో 42,561 మంది
- కేంద్రం వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులు అదృశ్యమవుతున్న కేసులు పెరిగిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి కేసుల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల తీవ్ర చర్చకు తెరదీసిన మహిళలు, చిన్నారుల మిస్సింగ్ కేసుల్లో ఆంధ్రప్రదేశ్ 14వ స్థానంలోనూ, తెలంగాణ 11వ స్థానంలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 30,196 మంది మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారు. రాజ్యసభలో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా ఈ వివరాలు వెల్లడించారు. 2019-2021 మధ్య మూడు ఏళ్లలో ఏపిలో మొత్తం 7,918 మంది బాలికలు, 22,278 మహిళలు కనిపించడం లేదని కేసులు నమోదైనట్లు మంత్రి తెలిపారు. 2019లో 2,186 మంది బాలికలు, 6,252 మంది మహిళలు, అలాగే 2020లో 2,374 మంది బాలికలు, 7,057 మంది మహిళలు, 2021లో 3,358 మంది బాలికలు, 8,969 మంది మహిళలు అదృశ్యమైనట్లుగా కేసులు నమోదయ్యాయన్నారు. 2019 నుంచి 2021 వరకు మూడు ఏళ్లలో తెలంగాణలో మొత్తం 8,066 మంది బాలికలు, 34,495 మంది మహిళలు అదృశ్యమైనట్లు మంత్రి తెలిపారు. 2021లో మహారాష్ట్రలో 56,498 మంది, మధ్యప్రదేశ్‌లో 55,704 మంది, పశ్చిమ బెంగాల్‌లో 50,998 మంది, ఒరిస్సాలో 29,582 మంది, రాజస్థాన్‌లో 25,247 మంది, ఢిల్లీలో 21,871 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 18,135 మంది, తమిళనాడులో 18,015 మంది, గుజరాత్‌లో 13,747 మంది, కర్ణాటకలో 12,964 మంది, తెలంగాణలో 12,834 మంది, హర్యానాలో 10,345 మంది, ఉత్తరప్రదేశ్‌లో 9,035 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 8,969 మంది మహిళలు మిస్సింగ్ అయినట్లు కేసులు నమోదయ్యాయని మంత్రి వివరించారు. కాగా 2021లో పశ్చిమ బెంగాల్‌లో 13,278 మంది, మధ్యప్రదేశ్‌లో 13,034 మంది, బీహార్‌లో 9,808 మంది, ఢిల్లీలో 7,805 మంది, ఒరిస్సాలో 6,399 మంది, తమిళనాడులో 5,949 మంది, రాజస్థాన్‌లో 4,935 మంది, ఛత్తీస్‌గఢ్‌లో 3,991 మంది, మహారాష్ట్రలో 3,937 మంది, ఏపిలో 3,358 మంది, తెలంగాణలో 2,994 మంది చిన్నారులు కనిపించడం లేదంటూ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

సంజు X ఇషాన్

నేడు వెస్టిండీస్‌తో తొలి వన్డే
రాత్రి 7.00గం॥ల నుంచి

బ్రిడ్జ్‌టౌన్: వెస్టిండీస్ పర్యటన లో ఉన్న భారతజట్టు ఇక వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. వికెట్ కీపర్ల కోటాలో సంజు శాంసన్, ఇషాన్ కిషన్‌ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. టెస్టుల్లో ఆడిన ఇషాన్ కిషన్ రెండో టెస్ట్‌లో అర్ధశతకంతో మెరిసాడు. ఇషాన్ చాలాకాలం తర్వాత మరోసారి టీమిండియా కు ఎంపికయ్యాడు. ఇక మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో తొలి వన్డేలో గురువారం తలపడనుంది. వన్డే స్పెషలిస్ట్ బ్యాటర్ సూర్యకుమార్‌తోపాటు స్పిన్నర్ చాహల్, పేసర్ ఉమ్రన్ మాలిక్‌కు చోటు దక్కే అవకాశముంది. శ్రేయస్ గాయంతో టీమిండియాకు దూరం కావడంతో సూర్యకుమార్ యాదవ్ వన్డేల్లో చోటు దక్కించుకొంటున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో హ్యాట్రిక్ డక్‌లతో నిరాశపరిచిన సూర్యకుమార్ యాదవ్.. కేవలం టి20లకే సరిపోతాడనే నానుడినుంచి బయటపడాలంటే వన్డే సిరీస్‌లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారత్(అంచనా): రోహిత్(కెప్టెన్), హార్దిక్, శుభ్‌మన్, కోహ్లి, సూర్య కుమార్, సంజు/ఇషాన్(వికెట్ కీపర్లు), జడేజా, చాహల్, కుల్దీప్, సిరాజ్, ఉమ్రన్.

వెస్టిండీస్(అంచనా): హోప్(కెప్టెన్), పావెల్, అథనజే, యన్నిక్ కర్రీ, కర్టీ, డ్రాక్స్, హెట్‌మైర్, జోసెఫ్, కింగ్, షెఫర్డ్, సింక్లేయిర్, థామస్.

భారత్-పాక్ వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌కు

నవరాత్రి దెబ్బ

రీ షెడ్యూల్‌కు అవకాశం...
నేడు బిసిసిఐ అత్యవసర సమావేశం

ముంబయి: భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగే ఐసిసి వన్డే ప్రపంచకప్ మ్యాచ్ రీషెడ్యూల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరుజట్ల మధ్య అక్టోబర్ 15న అహ్మదాబాద్ వేదికగా ప్రపంచకప్ లీగ్ పోటీ జరగాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల రీత్యా ఆ మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేసే అవకాశం ఉంది. దీనికి ప్రధాన కారణం గుజరాత్ వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అదేరోజు ప్రారంభం కావడమే. ఈ నేపథ్యంలో భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీంతో భారత్-పాక్ మ్యాచ్‌ను రీషెడ్యూల్ చేయాలని గుజరాత్ పోలీస్ అధికారులు బిసిసిఐకి సూచించినట్లు సమా చారం. 'మేం దీనిపై మా వద్ద ఉన్న ఆప్షన్ల గురించి చర్చిస్తున్నాం. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటాం. భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే ప్రతిష్టాత్మక మ్యాచ్ కోసం భారీ సంఖ్యలో అభిమానులు అహ్మదాబాద్‌కు తరలి వస్తారు. ఓ పక్క నవరాత్రి ఉత్సవాలు, మరోవైపు మ్యాచ్‌తో తమపై భారం పెరుగుతుందని భద్రతా ఏజెన్సీలు సూచించాయి.' అని ఓ బిసిసిఐ అధికారి మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే వరల్డ్ కప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చే రాష్ట్ర అసోసియేషన్‌లతో జూలై 27(నేడు) ఢిల్లీలో బిసిసిఐ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. బిసిసిఐ సెక్రటరీ జైషా ఆధ్వర్యంలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలోనే భారత్-పాక్ మ్యాచ్ కొత్త తేదీని నిర్ణయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒక రోజు ముందు అక్టోబర్ 14న నిర్వహించాలని బిసిసిఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

సాత్విక్-చిరాగ్ శుభారంభం

తొలి రౌండ్‌లోనే ఓడిన సింధు

టోక్యో: జపాన్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత పురుషుల డబుల్స్ జోడీ సాత్త్విక్-చిరాగ్ శెట్టి శుభారంభం చేయగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో సింధు 12-21, 13-21 తేడాతో చైనాకు చెందిన జాంగ్ యి మన్ చేతిలో వరుససెట్లలో ఓటమిపాలైంది. ఈ ఏడాది ఆడిన 13 బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టోర్నీల్లో సింధు ఏడింటిలో తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టడం గమనార్హం. మరో షట్లర్ మాల్విక బన్సోద్ 7-21, 15-21తో అహోరి(జపాన్) చేతిలో చిత్తుగా ఓడింది. ఇక ఈ ఏడాది నాలుగు టైటిళ్లు గెలిచి జోరు మీదున్న భారత డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌లు జపాన్ ఓపెన్‌లోనూ శుభారంభం చేశారు. తొలిరౌండ్ పోటీలో భారత జోడీ 21-16, 11-21, 21-13 తేడాతో ఇండోనేషియాకు చెందిన లియో రోలీ కార్నాడో, డేనియల్ మార్టిన్ జోడీని ఓడించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-15, 12-21, 24-22తో సహచర ఆటగాడు ప్రియాంశు రాజవత్‌పై గెలుపొందగా.. మిథున్ మంజునాథ్ 21-13, 22-24, 10-21తో వాంగ్(చైనా) చేతిలో పోరాడి ఓడాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68